


# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


50మంది ప్రయాణికులను కాపాడిన ఆర్టీసీ డ్రైవర్..!

➢ మిగతా 2వ పేజిలో..


సూర్యాపేట | శనివారం | 17-02-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 101 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై విడిగానే విచారణ: సుప్రీంకోర్టు

దర్యాప్తు సంస్థలు మహిళలను ఇంట్లోనే విచారించాలనే అంశంపై భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 28కి వాయిదా వేసింది.



➢ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్‌లో చేరిన అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి



లోక్‌సభ ఎన్నికల ముందు తెలంగాణ కాంగ్రెస్ లోకి చేరికలు కొనసాగుతున్నాయి. ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి భారాస ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి, వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్ సునీతా, జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఆయన భార్య చర్లపల్లి భారాస కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప్‌దాస్ మున్షీ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డితో పాటు నేతలంతా అసెంబ్లీకి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు.

➢ మిగతా 2వ పేజిలో..

## నగరంలో వీధి కుక్కల దాడులపై అసెంబ్లీలో స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ..



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడి అంశాన్ని లేవనెత్తారు ఏఐఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ.
ఆయన ప్రసంగిస్తూ, "హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి.
అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు." నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారని, వాటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒవైసీ కోరారు.

➢ మిగతా 2వ పేజిలో..

### ప్రయోజనాలు ఎక్కువ చేసి చెప్పారు.. ఖర్చులేమో తక్కువ చూపారు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం వల్ల ఒనగూరే ప్రయోజనాలను ఎక్కువ చేసి చెప్పారని, వార్షిక ఖర్చులను తక్కువగా చూపారని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) పేర్కొంది. గురువారం శాసనసభలో ప్రభుత్వం కాగ్ నివేదికలను ప్రవేశపెట్టింది.

**రూపాయి వ్యయంపై వచ్చే ఆదాయం 52 పైసలే కాళేశ్వరంపై కాగ్ నివేదికలో వెల్లడి**

➢ మిగతా 2వ పేజిలో..



➢ మిగతా 2వ పేజిలో..

"రూపాయి ఖర్చు పెడితే రూపాయీ 51 పైసల ఆదాయం వస్తుందని చెప్పారు. కానీ, ప్రాజెక్టు తాజా ధరను పరిగణనలోకి తీసుకుంటే రూపాయి ఖర్చుకు వచ్చే ప్రయోజనం 52 పైసలు మాత్రమే. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో ధరల పెరుగుదల వర్తింపు సహా పలు అంశాలను చూపకుండా.. ఆ తర్వాత పెంచారు. దీంతో పనుల విలువ రూ.63,352 కోట్ల నుంచి రూ.1,02,267.99 కోట్లకు పెరిగింది. భూసేకరణ, పునరావాసం.. ఇలా అన్నీ కలిపి ప్రాజెక్టు వ్యయం రూ.81,911 కోట్ల నుంచి రూ.1,47,427.41 కోట్లకు పెరిగింది. దీని ప్రకారం రూపాయి ఖర్చుకు వచ్చే ప్రయోజనం 52 పైసలు మాత్రమే. వాస్తవ ప్రయోజనాలు వచ్చేటప్పటికి ఇంకా తగ్గవచ్చు. మొదటి అంచనా రూ.81,911 కోట్లలో విద్యుత్ ఛార్జీలు ఎత్తిపోతలకు యూనిట్‌కు రూ.6.40 కాగా.. రూ.3గా పేర్కొన్నారు.

# బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే మా ఆకాంక్ష



➢ మిగతా 2వ పేజిలో..

బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణనపై తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో ప్రసంగించిన కేటీఆర్.. కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. కులగణనకు తీర్మానం చేస్తే సరిపోదని.. దానికి చట్టబద్ధత ఉండాలని సూచించారు.

బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణనపై తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో ప్రసంగించిన కేటీఆర్.. కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. కులగణనకు తీర్మానం చేస్తే సరిపోదని.. దానికి చట్టబద్ధత ఉండాలని సూచించారు. దీనికోసం బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అవసరమైతే మరో రెండు రోజులు అసెంబ్లీ సమావేశాలని పొడిగించాలని అన్నారు. కుల గణన కోసం బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతిస్తామని తెలిపారు. బీసీ డిక్లరేషన్‌లోని అంశాలు అన్నింటినీ అమలు చేయాలని.. అప్పుడే కులగణన సఫలమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బలహీనవర్గాలైన బీసీల కోసం మంత్రిత్వ శాఖను పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ అన్నారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పెట్టాలని గతంలోనే డిమాండ్ చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖపై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపించామని తెలిపారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి కూడా విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ.2 లక్షల కోట్లు అయినా వస్తాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## వారు బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లకుండా ఉండడానికే కేసీఆర్ ఇలా చేస్తున్నారు

**బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని పార్టీ నాయకులకు కేసీఆర్ చెబుతున్నారని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్..**



➢ మిగతా 2వ పేజిలో..

మెడకాయ మీద తలకాయ ఉన్న వారు ఎవరూ బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోరని బీజేపీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్ చాట్ చేస్తూ బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. అవినీతి పార్టీతో పొత్తులు ఎందుకు పెట్టుకుంటామని ప్రశ్నించారు. బీజేపీతో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు సంప్రదింపులు జరుపుతున్నారని బండి సంజయ్ చెప్పారు. వారు బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లకుండా ఉండడానికే కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని పార్టీ నాయకులకు కేసీఆర్ చెబుతున్నారని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగా పరస్పరం విమర్శలు చేసుకుంటూ బీజేపీ చర్చలో లేకుండా చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అవినీతి అంతా కాగ్ రిపోర్ట్ ద్వారా బయట పడిందని బండి సంజయ్ చెప్పారు. కాళేశ్వరంపై సెంట్రల్ కమిటీ చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం పనికి రాదని చెప్పిందని అన్నారు. ప్రజా సమస్యలు ఏమీ లేనట్లు ఒక నది జలాల విషయం పట్టుకుని బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శలు చేసుకుంటున్నాయని చెప్పారు.

## కులగణనపై అనుమానాలొద్దు..

**చట్ట సభల్లో అన్ని కులాలకు న్యాయం చేసేందుకే కులగణన**




➢ మిగతా 2వ పేజిలో..

**కుల గణన తీర్మానంపై అనుమానం ఉంటే సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీల సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.**

తెలంగాణ అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానంను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో కుల జనగణన తీర్మానంపై చర్చలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కుల గణనపై అనుమానాలొద్దని, చట్ట సభల్లో అన్ని కులాలకు న్యాయం చేసేందుకే కుల గణన అని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జస్టిస్ కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.

## నగరంలో వీధి కుక్కల దాడులపై అసెంబ్లీలో స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ..

మొదటిపేజీ తరువాయి

నగరంలో వీధి కుక్కల దాడులపై అసెంబ్లీలో స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ.. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడి అంశాన్ని లేవనెత్తారు ఏఐఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ. ఆయన ప్రసంగిస్తూ, “హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి. అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు.” నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారని, వాటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒవైసీ కోరారు. నగరంలోని పలు ఘటనల తర్వాత అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ప్రకటన చేయడం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా శంషాబాద్‌లో ఏడాదిన్నర చిన్నారిని వీధికుక్కలు కొరికి చంపాయన్నారు. గత నెలలో, మణికొండ శ్రీనివాసనగర్ కాలనీలో మరో సంఘటన జరిగిందని గుర్తు చేశారు. తన తల్లితో కలిసి కిరాణా షాపుకు వెళ్లిన ఒక పిల్లవాడిని వీధికుక్కలు గాయపరచాయన్నారు. డిసెంబరులో, దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక సంఘటనలో ఒక బాలుడు వీధికుక్క దాడితో తీవ్రంగా గాయపడ్డాడని వివరించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వీధికుక్కల దాడి నేపథ్యంలో అక్బరుద్దీన్ ఒవైసీ తెలంగాణ అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వం హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులను తక్షణమే నిరోధించాలన్నారు. నగరంలో పలుమార్లు వీధికుక్కల దాడులు జరుగుతున్నా సమస్య పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో వీధికుక్కల సంఖ్య పెరుగుతూ.. నివాసితులకు ముప్పు కలిగిస్తోందని వివరించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున, పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా కుక్కలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉందని, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ముందుగానే నివారించడానికి సంబంధిత అధికారులు శరవేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

**నాగార్జున సాగర్ టికెట్ ఆశించిన చంద్రశేఖర్‌రెడ్డి**

నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో చంద్రశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారాస నుంచి నాగార్జునసాగర్ టికెట్ ఆశించారు. తన గెలుపు కోసం బన్నీ (%ూశ్రీశ్రీబ ూతీయిబఅ%) ప్రచారం చేస్తాడని కూడా ప్రకటించారు. కానీ, భారాస టికెట్ ఇవ్వకపోవడంతో అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.

## ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై విడిగానే విచారణ: సుప్రీంకోర్టు



మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దర్యాప్తు సంస్థలు మహిళలను ఇంట్లోనే విచారించాలనే అంశంపై భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 28కి వాయిదా వేసింది. మద్యం కేసులో విచారణకు రావాలని ఈడీ జారీ చేసిన నోటీసులను గతేడాది కవిత సవాలు చేశారు. గతంలో ఆమె పిటిషన్‌ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో జత చేసిన విషయం తెలిసిందే. పిటిషన్లపై విడివిడిగానే విచారణ చేపట్టనున్నట్లు శుక్రవారం జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. 3 కేసులు వేర్వేరు అని, కలిపి విచారణ చేయడం సబబు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.

## వారు బీఆర్‌ఎస్ నుంచి బయటకు వెళ్లకుండా ఉండడానికే కేసీఆర్ ఇలా చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ జైల్లో ఉండేవారని బండి సంజయ్ చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయదని, ఈ కారణంతో ఆ పార్టీ నష్టపోతుందని చెప్పారు. తాము హైదరాబాద్ పార్లమెంట్ సీటుపై కూడా దృష్టి పెట్టామని తెలిపారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి వస్తే హరీశ్ రావును బీజేపీలోకి తీసుకుంటామని చెప్పారు.

## కులగణనపై అనుమానాలొద్దు.. చట్ట సభల్లో అన్ని కులాలకు న్యాయం చేసేందుకే కులగణన

మొదటిపేజీ తరువాయి

కుల గణనపై ప్రజలకు అనుమానం లేవనెత్తేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే చేశామని బీఆర్‌ఎస్ గొప్పలు చెప్పుకుంటుందని, బీఆర్‌ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సభలో ప్రవేశపెట్టారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల కోసమే బీఆర్‌ఎస్ అప్పుడు ఆ సర్వే వివరాలను వాడుకుందని అన్నారు. మాకు రాజకీయ దురుద్దేశాలు లేవు.. కులగణనపై అనుమానాలొద్దని రేవంత్ అసెంబ్లీలో చెప్పారు. కుల గణన తీర్మానంపై అనుమానం ఉంటే సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీల సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తీర్మానంపై ఏదైనా లీగల్ చిక్కులపై అంశాలు ప్రతిపక్షాలకు తెలిస్తే తీర్మానం అమలు అయ్యే విధంగా సహకరించాలని రేవంత్ కోరారు. కులగణన వల్ల అరశాతం ఉన్న వాళ్లకు బాధ ఉంటుంది. కడియం శ్రీహరిని ఆయన పార్టీ నేతలే తప్పుదోవ పట్టిస్తున్నారని, కడియంను తప్పుదోవ పట్టించే వాళ్లను బయటకు పంపాల్సిందే లేదంటే గాలి సోకుతుందంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ తీర్మానంతో బలహీన వర్గాలను బలంగా తయారు చేయడమే మా ఉద్దేశం . బాధితలుగా ఉన్నవాళ్లను పాలకులుగా చేయాలన్నదే మా ఆలోచన అని రేవంత్ చెప్పారు.

## ప్రయోజనాలు ఎక్కువ చేసి చెప్పారు.. ఖర్చులేమో తక్కువ చూపారు

మొదటిపేజీ తరువాయి

దీనిని పరిగణనలోకి తీసుకొంటే రూపాయి ఖర్చు పెడితే వచ్చేది 75 పైసలు. తాజా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటే మాత్రం కాస్ట్ బెన్‌ఫిట్ రేషియో 1:0.52 మాత్రమే” అని కాగ్ స్పష్టం చేసింది. పలు పనుల్లో గుత్తేదారులకు ప్రయోజనం కలిగించేలా మార్పులు జరిగాయంది. రోజుకు రెండు టీఎంసీల నుంచి మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా మార్పు చేయడాన్ని తప్పుపట్టింది. దీనివల్ల అదనంగా రూ.28,151 కోట్ల భారం పడిందని పేర్కొంది. ప్రాణహిత–చేవెళ్ల నుంచి కాళేశ్వరం ఎత్తిపోతల పథకంగా పునరాకృతి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై అధ్యయనం చేసి ‘కాగ్’ ఇచ్చిన నివేదికలో ముఖ్యాంశాలివీ..

### ఎకరా ఆయకట్టుకు నీటి సరఫరాకు విద్యుత్, నిర్వహణ ఖర్చు రూ.46,364

“కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి విద్యుత్ ఛార్జీల కింద ఏడాదికి రూ.10,374.56 కోట్లు అవుతుంది. నిర్వహణ వ్యయం మరో రూ.272.70 కోట్లు కలిపి మొత్తం రూ.10,647 కోట్లు. దీని ప్రకారం ఎకరా ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడానికి అయ్యే విద్యుత్, నిర్వహణ ఖర్చు రూ.46,364. తాజాగా ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.1,47,427.41 కోట్లకు చేరడం వల్ల ఎకరా ఆయకట్టుకు పెట్టుబడి వ్యయం రూ.6.42 లక్షలు. 169 టీఎంసీల నీటిని సాగుకు వినియోగిస్తున్నట్లు పేర్కొని.. ఒక టీఎంసీతో 17,668 ఎకరాలు సాగవుతాయని ప్రాజెక్టు నివేదికలో చూపించారు. కానీ, ఒక టీఎంసీతో సాగయ్యేది 10 వేల ఎకరాలు మాత్రమే. ఉన్న నీరు ఖరీఫ్ సీజన్‌కే సరిపోదు. రబీకి అందించడం అసాధ్యం.

### 5,643 యూనిట్లు పెరిగిన విద్యుత్ అవసరం

ఎత్తిపోతల పథకాలకు సరఫరా చేసే విద్యుత్ ధర యూనిట్‌కు రూ.6.40 కాగా, రూ.3గా పేర్కొన్నారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుతో పోల్చితే పునరాకృతి తర్వాత లిఫ్టులను నడపడానికి అవసరమయ్యే వార్షిక విద్యుత్ 5,643.39 మిలియన్ యూనిట్లు పెరగగా.. విద్యుత్ వినియోగంపై ఏటా అయ్యే ఖర్చు రూ.3,555.34 కోట్ల మేర పెరిగింది. ఎత్తిపోతల కింద ఉన్న లిఫ్టులకు 8,459.10 మెగావాట్ల విద్యుత్ అవసరం. ఇది రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మొత్తం స్థాపిత సామర్థ్యంలో 46.82 శాతం. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఏటా 14,344.39 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరమవుతుంది. పంపింగ్ సీజన్‌లో అన్ని పంపులు ఏకకాలంలో పనిచేస్తే గరిష్ఠ విద్యుత్ డిమాండ్ రోజుకు 203.02 మిలియన్ యూనిట్లు ఉంటుంది. ఇది 2021–22లో రాష్ట్రం మొత్తం వినియోగించిన రోజువారీ సగటు (196.06 మిలియన్ యూనిట్లు) కంటే అధికం. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 60 శాతం విద్యుత్‌ను బయటి నుంచే కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో కాళేశ్వరం సహా పలు ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ అందించడం సవాలుగా మారనుంది” అని కాగ్ హెచ్చరించింది.

### డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ.25,049 కోట్ల పనులు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) ఆమోదం పొందకముందే రూ.25,049.99 కోట్ల విలువ చేసే 17 పనులను కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఇచ్చింది. 2018 జూన్‌లో కేంద్ర జలసంఘం ఆమోదం పొందకముందే వీటిని అప్పగించింది. డీపీఆర్ ఆమోదం తర్వాత కూడా పనుల్లో మార్పులు జరిగాయి. డీపీఆర్ ప్రకారం రోజుకు రెండు టీఎంసీలు ఎత్తిపోయాల్సి ఉంది. తర్వాత రోజుకు మూడు టీఎంసీలు ఎత్తిపోసేలా మార్పు చేయడం వల్ల రూ.28,151 కోట్ల అదనపు భారం పడింది. మొదట ప్రాజెక్టు అంచనాను రూ.81,911.01 కోట్లుగా పేర్కొన్నా, ప్రభుత్వం ప్రాజెక్టు మొత్తానికి పరిపాలనా అనుమతి ఇవ్వకుండా ఏ పనికాపనికి వేర్వేరుగా పరిపాలనా అనుమతులు ఇచ్చింది. 2022 మార్చి నాటికి 73 పరిపాలనా అనుమతులు ఇవ్వగా, వీటి విలువ రూ.1,10,248.48 కోట్లు. ప్రాజెక్టును ఏడు లింకులుగా విభజించి పనులు చేపట్టారు. పనుల పురోగతి నెమ్మదిగా ఉంది. 56 కాంట్రాక్టులుగా పనులు అప్పగించగా, 12 మాత్రమే పూర్తయ్యాయి. 40 పనులు 3 శాతం నుంచి 99 శాతం వరకు జరిగాయి. మొత్తం పనులను చూసినపుడు 2022 మార్చి వరకు 69 శాతం పూర్తయింది. కొన్ని పనులకు ఇంకా భూసేకరణ జరగాల్సి ఉంది. కొన్ని రిజర్వాయర్ల కింద పునరావాసం కూడా చేపట్టలేదు. కొత్త ఆయకట్టు 18.26 లక్షల ఎకరాలు కాగా, 2022 మార్చి వరకు 14.83 లక్షల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ పనులు సహా అప్పగించారు. పునరాకృతి జరిగిన ఆరేళ్ల తర్వాత కూడా 3.43 లక్షల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ పనులను అప్పగించలేదు. ప్రధాన కాలువల్లో 57 శాతం పూర్తి కాగా.. డిస్ట్రిబ్యూటరీల్లో 7 శాతం మాత్రమే పూర్తయ్యాయి. 2024 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. ఇప్పటివరకు జరిగిన పనులను చూస్తే పూర్తయి ఫలితాలు అందడానికి చాలా ఏళ్లే పడుతుంది” అని కాగ్ నివేదికలో పేర్కొంది.

# ‘మద్దతు ధర’ : మోదీపై కాంగ్రెస్

మోదీ అజేయుడు అనే భావన అందరిలోనూ బలపడిపోతోంది. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆయన నేతృత్వంలోని బీజేపీ మరోమారు ఘనవిజయం సాధించనున్నదనే అభిప్రాయం దేశవ్యాప్తంగా వ్యక్తమవుతోంది. అయితే మోదీ అజేయశక్తిని గట్టిగా ప్రశ్నించగలిగే, సమర్థంగా ఎదుర్కోగలిగే అంశం ఒకటి ఎట్టకేలకు రంగంలోకి ప్రవేశించింది. మోదీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రయోగించిన అస్త్రమది%––% వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర. అవును ఉత్తరాది రైతులను మళ్ళీ మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు పురిగొల్పిన అంశమది. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలచింది. మోదీనా లేక కనీస మద్దతు ధరా? 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, ఆ మాటకొస్తే మన రిపబ్లిక్ భవిష్యత్తు ఈ ఒక్క ప్రశ్నపైనే ఆధారపడి ఉన్నది. తాము అధికారంలోకి వస్తే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇది సరైన నిర్ణయం, సందేహం లేదు. అయితే అది మరింత ప్రభావవంతమయ్యేందుకు మరింత ముందుకు వెళ్లవలసి ఉన్నది. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర అంబికాపూర్ (ఛత్తీస్‌గఢ్‌లోని ఒక చిన్నపట్టణం)కు చేరిన సందర్భంగా అక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో కాంగ్రెస్ నిర్ణయాన్ని ప్రపకటించారు. స్వామినాథన్ కమిషన్ సూత్రం ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించే కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పి)కి చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఆ సభలో ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రప్రథమంగా చేసిన కీలక ప్రకటన ఇది. ఈ ప్రకటనకు కీలక ప్రాధాన్యమున్నదనే వాస్తవాన్ని ఏ రాజకీయ పరిశీలకుడూ నిరాకరించలేడు. కనీస మద్దతు ధర విషయమై తాను అధికారంలో ఉన్నప్పుడూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనుసరించిన వైఖరికి కాంగ్రెస్ తాజా నిర్ణయం భిన్నమైనది. నిజానికి కనీస మద్దతు ధర విషయమై కాంగ్రెస్ ప్రస్తుత విధానాన్ని 2022లో రాయపూర్ ప్లీనరీ తీర్మానం సూచనప్రాయంగా వ్యక్తం చేసింది. అయితే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని చాలా కాలంగా రైతులు చేస్తున్న డిమాండ్‌ను నెరవేర్చడానికి కాంగ్రెస్ తిరుగులేని రీతిలో నిబద్ధమవడం ఇదే మొదటిసారి. అంతేకాదు, రైతుల ప్రాథమిక డిమాండ్ అయిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలోని మూడు కీలక అంశాలకు ఒక ప్రధాన జాతీయ రాజకీయ పక్షం కట్టుబడడం ఇదే మొదటిసారి. కనుక కాంగ్రెస్ ప్రకటన రైతాంగ ఉద్యమ చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా చెప్పవచ్చు. రైతుల డిమాండ్‌లోని మూడు కీలక అంశాలు ఏమిటో వివరంగా చూద్దాం. (1) కనీస మద్దతు ధరను నిర్ణయించేందుకు ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతిని ‘స్వామినాథన్ సూత్రం’కు అనుకూలంగా మార్చాలి. దీని ప్రకారం పంట సాగుకు అయిన సమగ్ర ఖర్చుల మొత్తానికి యాభై శాతాన్ని అదనంగా కలిపి ఎమ్ఎస్‌పిని నిర్ణయించాలిబీ (2) దీన్ని అధికారంలో ఉన్న ప్రభుత్వాల, వాటి అధికారుల ఇష్టాయిష్టాలకు వదిలివేయకుండా, ఆ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి తీరాలిబీ (3) కనీస మద్దతు ధరపై ఈ హక్కును రైతులు అందరికీ సమకూర్చాలి. కేవలం ఎమ్ఎస్‌పిని ప్రకటిస్తున్న 23 పంటలను సాగు చేస్తు రైతులకు మాత్రమే ఆ హక్కును పరిమితం చేయకూడదు. రైతుల డిమాండ్‌ను నెరవేర్చేందుకు కాంగ్రెస్ తన నిబద్ధతను ప్రకటించేందుకు ఇంతకంటే సరైన సమయం, సందర్భం ఉండబోవు. రెండు సంవత్సరాలు మౌనంగా ఉన్న తరువాత రైతులు మళ్లీ ఆందోళనకు పూనుకున్నారు. ప్రధాన రైతు సంఘాలు రెండూ ఆందోళనకు పిలుపునిచ్చాయి. ఉద్యమ కార్యాచరణ విషయమై వివిధ రైతు సంఘాల మధ్య ఏకాభిప్రాయం లేనప్పటికీ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే అంశం వాటి డిమాండ్లలో తొలిస్థానంలో ఉన్నది. కాంగ్రెస్ తనకు తాను ఈ శక్తిమంతమైన ఉద్యమానికి మద్దతునిచ్చింది. కాంగ్రెస్ మద్దతు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగలుగుతుందా? మోదీ ప్రభావశీలత, అయోధ్యలో రామ మందిర నిర్మాణ మనంతరం దేశవ్యాప్తంగా ఆయనకు పెరిగిన ప్రజాదరణను కనీస మద్దతు ధర అంశం సమర్థంగా ఎదుర్కోగలదా? పూర్తిగా ఎదుర్కోలేదు. అయితే కొన్ని సంవత్సరాల క్రితం ఒక రాజకీయ కార్యకర్త నాకు ఇలా వివరించాడు: ‘చునావి ముద్ద అప్నే ఆప్ బంతా నహీ హై, బనాయ జాతా హై’ (ఎన్నికలను ప్రభావితం చేసే అంశం దానికది సొంతంగా ఉద్భవించదు, దాన్ని సృష్టించాలి). ఒక సమస్యను ప్రభావశీల ఎన్నికల అంశంగా మార్చేందుకు కనీసం ఆరు షరతులను నెరవేర్చవలసి ఉన్నది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తానన్న కాంగ్రెస్ ప్రకటన నాలుగు షరతులను నెరవేర్చింది. మిగతా రెండు షరతులను నెరవేర్చే విషయమై ఆ పార్టీ కృషి చేయవలసి వున్నది. రైతుల సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనవలసి ఉన్నది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడమనేది అందుకొక పరిష్కారం కాగలదు. ఇందుకు ఎన్నికైన ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉన్నది. ఈ లక్ష్య సాధనకు రైతులను సమీకరించవలసి ఉన్నది. సమస్యేమిటంటే రైతులలో అత్యధికులు ఇప్పటికీ కనీస మద్దతు ధర గురించి వినడే లేదు! మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు నిర్వహించిన చరిత్రాత్మక ఆందోళన కనీస మద్దతు ధరను సాధించలేదు. అయితే కనీస మద్దతు ధర అంశాన్ని ప్రతి రైతు కుటుంబానికి సుపరిచితం చేసింది. కేవలం పెద్ద రైతులకు మాత్రమే కాకుండా వ్యవసాయ కుటుంబాలు అన్నిటికీ కనీస మద్దతు ధర గురించి ఆ ఆందోళన తెలియబరిచింది. రైతులకు మాత్రమే కాకుండా ఇతర సామాజిక వర్గాలకు కూడ ఆ సమస్యను ఎరుకపరిచింది. ఎమ్ఎస్‌పిని పొందడమనేది ప్రతి రైతు హక్కు అనేది రైతు ఉద్యమాల కార్యకర్తలకు బాగా తెలుసు. ఆరెస్సెస్‌కు అనుబంధంగా ఉన్న కిసాన్ సంఘ్ నేతలతో సహా రైతు నాయకులు అందరి ఆలోచనలు మూడు పదాల చుట్టూ తిరుగుతున్నాయి. అవి: ఎమ్ ఎస్‌పి, స్వామినాథన్, చట్టబద్ధత. కాంగ్రెస్ ప్రకటనకు ఈ మూడు మాటలే ప్రాతిపదిక. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌ను మోదీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎమ్ఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌కు ఆయన విశేష ప్రాచుర్యం కల్పించారు. రైతు ఉద్యమం ఈ విషయాన్ని విస్మరించబోదు. రైతుల చరిత్రాత్మక ఆందోళన ముగిసి రెండేళ్లు గడిచినప్పటికీ కనీస మద్దతు ధర విషయమై మోదీ ప్రభుత్వం సానుకూల నిర్ణయాన్ని తీసుకోలేదు. ఎన్ఎస్‌పికి చట్టబద్ధత కల్పించే విషయమై కాంగ్రెస్ హామీ సరైన రాజకీయ సమయంలో ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా రెండు నెలల వ్యవధి మాత్రమే. ప్రభుత్వం ఈ విషయమై తన వైఖరిని మార్చుకునేందుకు సమయం మించిపోయింది. ఎన్నికల ప్రచార ఘట్టంలో ఈ ఓటర్లు ఈ అంశాన్ని తప్పకుండ గుర్తుంచుకుంటారు. కాంగ్రెస్ హామీని వారు విస్మరించబోరు. మీడియా సైతం రైతుల సమస్యలకు ప్రాధాన్యమివ్వడం అనివార్యమయింది. ‘కనీసమద్దతు ధర’




అంశం మళ్లీ పతాక శీర్షికల్లో ఉన్నది. కాంగ్రెస్ ప్రకటన రైతు ఉద్యమ కార్యకర్తలకు కూడా ఇంకా చేరలేదు. ఇక సామాన్య రైతుల గురించి చెప్పేదేముంది? ఢిల్లీ చలో సందర్భంగా పోలీసులతో రైతుల ఘర్షణకు ప్రధాన స్రవంతి మీడియా ప్రాధాన్యమిస్తోంది. అయితే కాంగ్రెస్ ప్రకటన గురించి ప్రస్తావించడం లేదు. మీడియా అలక్ష్యాన్ని అధిగమించి తన హామీ గురించి ప్రతి రైతుకూ తెలియజేసేందుకు కాంగ్రెస్ మరింత కృషి చేయవలసిన అవసరమున్నది. సరే, మోదీ ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉన్న ‘ఆర్థిక వేత్తల’ను కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అంశానికి వ్యతిరేకంగా తప్పక మోహరిస్తుంది. ఎమ్ఎస్‌పికి చట్టబద్ధత కల్పించడం సాధ్యం కాదని మోదీ సర్కార్ ఇప్పటికే ప్రచారం చేస్తోంది. దానివల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుందని పదేపదే చెప్పుతోంది. ఇది పచ్చి అబద్ధం. నేను, కిరణ్ విస్సా గతంలోనే ప్రభుత్వ వాదనను ఖండించాం, ఎమ్ఎస్‌పి గ్యారంటీని ఎలా అమలుపరచవచ్చో కవిత కురుగంటి సవివరంగా రాశారు. కనీస మద్దతు ధరను కల్పించి తీరాలి. దీనివల్ల వ్యవవసాయ ఉత్పత్తులు అన్నిటిని ప్రభుత్వం సేకరించవలసిన అవసరం లేదు. కనీస మద్దతు ధరను చట్టబద్ధంగా కల్పించేందుకు పెద్ద మొత్తాన్ని వినియోగించవలసి ఉన్న మాట నిజమే. అయితే ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుందనడం శుద్ధ అబద్ధం. స్థూల దేశీయోత్పత్తిలో ఒక శాతాన్ని రైతులకు ఇవ్వలేరా? ఇది ఎంతో రాజకీయ ప్రాధాన్యమున్న విషయం. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడమనేది దేశ భవిష్యత్తులో మదుపు చేయడమే. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేందుకు రాజకీయ శ్రేణుల సమీకరణ, విశేష స్థాయిలో రాజకీయ ప్రచారం అవసరం ఎంతైనా ఉన్నది. సరిగ్గా ఈ విషయంలో కాంగ్రెస్‌కు ఒక ఇబ్బంది ఉన్నది. ఎందుకంటే ఆ పార్టీ చాలా కాలంగా రైతుల సమస్యల పరిష్కారానికి పని చేయడం లేదు. రైతు సంఘాలు తనను విశ్వసనీయమైన మిత్రుడుగా పరిగణించేందుకు కాంగ్రెస్ చాలా కృషి చేయవలసి ఉన్నది. అంతే కాకుండా ‘ఇండియా’ కూటమిలోని తన మిత్ర పక్షాల మద్దతును కూడా ఇందుకు పూర్తిగా పొందాలి. ఇదేమంత కష్టమైన విషయం కాదు. సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, ఎన్‌సిపి మొదలైనవి రైతు అనుకూల పక్షాలే. ‘ఇండియా’ కూటమిలోని మిత్రపక్షాలన్నిటినీ కలుపుకుని నిర్ణయాత్మక ఎన్నికల పోరాటానికి సంసిద్ధమవ్వాలి. మరి దీనివల్ల విజయం సిద్ధిస్తుందా? అన్నది అటుంచితే, ప్రజలకు సంబంధించిన ఒక ప్రధాన సమస్య ప్రాతిపదికన అధికార పక్షానికి గట్టిపోటీ నివ్వడం కచ్చితంగా సాధ్యమవుతుంది.

## ఆయకట్టుకు సాగునీరు అందించాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి ఫిబ్రవరి 16(నిజం చేపుతాం ): కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి82 కాల్వ అసంపూర్తి పనులు పూర్తి చేయించి నిర్ణీత ఆయకట్టుకు సాగునీరు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కాల్వ నిర్మాణానికి కోట్ల రూపాయలు నిధులు ఖర్చుచేసిన అసంపూర్తి పనుల మూలంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కల్వకుర్తి నియోజకవర్గం లో పలు సమస్యల గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రస్తావించారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ, ఆమనగల్లు, మాడుగుల మండలాల పరిధిలో 35 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2017 లో డి.82 కాల్వ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. రూ. 178 కోట్లు కాలువ నిర్మాణానికి కేటాయించగా రూ.160 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. కాగా వెల్లడం మండలం చెరుకూరు వద్ద ఓ రైతు పొలానికి రూ .5 లక్షలు పరివారం అందించకపోవడం వల్ల 2018లో పనులు నిలిపివేశారని ఎమ్మెల్యే నారాయణరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం పట్టింపు లేని ధోరణి వల్ల ఐదేళ్లయిన పనులు పూర్తి కాలేదని, రైతులకు సాగునీరు అందకుండా పోయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. కే ఎల్ ఐ డి...82 కాలువ అసంపూర్తి పన

## గ్రామాల్లో గ్రామసభలు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 16 (నిజం చెపుతా%శీ%) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు డబ్బా వర్షకొండ తదితర గ్రామాల్లో గురువారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏర్పాటుచేసిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఈనెల 7 నుండి ఏర్పాటు చేయగా గురువారంతో ఈ కార్యక్రమం ముగిసింది. గ్రామంలో చేపట్టే పనుల వివరాలు గ్రామ సభలో వినిపించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మాన పత్రాలను అందజేశారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు తహసిల్దార్ ప్రసాద్, పశువైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ అఖిల్, ఎంపీఓ కృపాకర్, ఏవో దీపిక, ఎంపీటీసీలు శాంతి, పొనకంటి వెంకట్, నాయకులు దేశెట్టి జీవన్, జానశంకర్, తేలు రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సాలురా నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్



బోధన్ నియోజకవర్గం ప్రతి నిధిఫిబ్రవరి 16(నిజం చెపుతాం )బోధన్ నియోజకవర్గంలో గల సాలుర మండలం లో నూతన తహసీల్దార్ గా రమేష్ పదవి బాధ్యతలు తీసుకున్నారు. ప్రజల సమస్య పరిష్కారనికి ఎల్లపుడు తాను అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని తెలిపారు.ఏమైనా సమస్య లు ఉంటే నేరుగా ప్రజలు వచ్చి తనని కలవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన అల్లు అర్జున్ మామ "కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ( నిజం చెబుతాం )ఉప్పల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్ చార్జి గా వ్యవహరించిన ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్ లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఉప్పల్ సమస్యల పట్ల గళమెత్తి పరిష్కారం చూపాలి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 16,( నిజం చెబుదాం)శాసనసభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతు చెరువులను అభివృద్ధి చేయాలని గుర్రపు డెక్క తొలగించాలని డ్రైనేజీకి,సిఎం సహాయనిధి చెక్కులు, ఎస్ టి పి లు,రోడ్లు సంబంధించిన అంశాలకు పరిష్కారం చూపాలని మాట్లాడారు ఉప్పల్ కు మంజూరైన వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు.

## స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ( నిజం చెబుదాంహౌసింగ్ బోర్డ్ అమీర్పేట్ డివిజన్లోని మంగాపురం లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారికల్యాణోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ సీత రామ్ రెడ్డి ,పోలేపక అంజయ్య,గుర్రాల సంతోష్ రెడ్డి ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి , ఉదయ్ కిరణ్ కుమార్, భూపాల్ రెడ్డి, సురేష్ గౌడ్, సుబ్బు ,సంజీవరెడ్డి, సాంబయ్య, జయరాజు, శ్రీకాంత్ జయ రావు, సునీల్, స్వర్ణలత, జోతి ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక




జగిత్యాల జిల్లా: పెగడపెల్లి మండల : ఫిబ్రవరి 16 (నిజం న్యూస్) పెగడపల్లి మండల కేంద్రంలోని ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర బీజేపీ పాలకులు అమలు చేస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దానిలో భాగంగానే ఏ.ఐ.టీ.యూ.సీ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన పదేళ్ల కాలంలో దేశంలోని ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదు కేవలం పెట్టుబడిదారీ కనసన్నలోనే బిజెపి మోడీ ప్రభుత్వం నడుస్తుందని బ్రిటీష్ కాలంలో పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి పెట్టుబడిదారులకై కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లపరం చేస్తున్నదని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగ నమ్ముతున్నది కనీస వేతనాలు జీవోలు ఏం లేవని ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పెంచి సాధారణ సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం కింద 26,000 ఇవ్వాలని ఈపీఎఫ్వో బోర్డు నుండి కనీస పింఛను పదివేలకు పెంచాలి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు విడతలవారీగా పర్మినెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ లో పైన జీఎస్టీ తగ్గించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇవ్వాలని అన్నారు రైతు కార్మిక ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికార బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద వాళ్లకు విద్య వైద్యం కూడు గుడ్డ అందించాలని భారీ పరిశ్రమలు స్థాపించి పేదవాళ్లకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ. పెగడపల్లి మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు ఉప్పులంచ రాము, విలాసాగరపు రమేష్,వడ్లూరి రాజయ్య,మ్యాక చంద్రయ్య, బోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, బొమ్మన నర్సయ్య, బొమ్మన చంద్రయ్య, సిపెల్లి లింగయ్య, బొమ్మనశంకర్, కొత్తూరి చందు, కొత్తూరి లచ్చయ్య, ఎం .డి. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

**-కొత్త ప్రతిపాదనలు వెంటనే అమలు చేయండి, కార్పొరేటర్ బన్నాల,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ( నిజం చెబుదాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్ విభాగం అధికారులతో పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్ కార్యాలయంలో డీజీమ్ రాజనీకాంత్ ఏజీఎం సత్యనారాయణ తో డివిజన్లోని పలు పెండింగ్ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీఎం రజనీకాంత్ ఏజీఎం సత్యనారాయణతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రారంభించిన పనులను, పెండింగ్ పనుల వివరాలు తెలుసుకుని, ఎన్నికల కోడ్ వల్ల ఆగిన పనులను వెంటనే కాంట్రాక్టర్లతో త్వరితగతిన ప్రారంభించాలని కోరడం జరిగింది,ఓ ఆర్ ఆర్ పేస్ 2 ద్వారా నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేసిన విధులలో వెనువెంటనే జంక్షన్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా చిల్కానగర్ బీరప్ప గడ్డ ప్రాంతంలో త్వరత గతిన జంక్షన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సప్లై లో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించడం జరిగింది, అదేవిధంగా బీరప్ప గడ్డ లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ కొరకు, ధర్మపురి కాలనీలో, సాయిరాం నగర్ కాలనీలో, నార్త్ కళ్యాణపూరి, చిల్కానగర్ లోని హనుమాన్ టెంపుల్ నుండి మర్ల మైసమ్మ టెంపుల్ వరకు శివాలయం నుండి బొడ్రాయి వరకు, తదితర ప్రాంతాల్లో కొత్త ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది, పనులు జరిగే సమయంలో అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పనులను పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో వాటర్ స్వేవ్యారేజ్ బోర్డ్ అధికారులు డీజీమ్ రజినీకాంత్ ఏజీఎం సత్యనారాయణ వర్క్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల రెడ్డి,బింగి శ్రీనివాస్ ,బాణాల నారాయణరెడ్డి, అశోక్ చారి, శ్యామ్, బాలు,మొదలగు వారు పాల్గొన్నారు,

## దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ ఎన్నిక

**- నూతన జిల్లా అధ్యక్షులు పెద్దిగారి.రంజిత్ కుమార్**





వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 16 ( నిజం చెపుతాం ) వనపర్తి జిల్లా కేంద్రంలో దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన జిల్లా హడక్ కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపకులు ద్యారపోగు.రవిప్రసాద్ పాల్గొని జిల్లా నూతన కమిటీకి స్వీట్లు తినిపించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.నూతన దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు పెద్దిగారి.రంజిత్ కుమార్,ఉపాధ్యక్షులు సి.బిసన్న,చారకొండ బాబు,ప్రధాన కార్యదర్శి జె.పార్వతయ్య , సహాయ కార్యదర్శి జయరాములు ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల దళిత విలేకరులు జి.రామకృష్ణ, బండి రాజు,ఎస్.మన్యం,కె.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బుర్ర లక్ష్మీరాజం గౌడ్ విగ్రహ ప్రతిష్ట



గొల్లపెల్లి ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాఘవపట్నము గ్రామానికి చెందిన బుర్ర నర్సింగం గౌడ్ - బుచ్చవ్వ చిన్న కుమారుడైన బుర్ర లక్ష్మీరాజం గౌడ్ 09-02-1943 వ సంవత్సరంలో జన్మించాడు. లక్ష్మీరాజం గౌడ్ చిన్నతనం నుంచి చదువుపై ఎంతో ఆసక్తి కనబరుస్తూ వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా మహోన్నతుడు. పువ్వ పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించిన బుర్ర లక్ష్మీరాజం గౌడ్ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. ఎందరో విద్యార్థులకు గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆయన సాధారణ కుటుంబంలో జన్మించారు. విద్యార్థికి, ఉపాధ్యాయుడికీ మధ్య సంబంధం ఎలా ఉండాలో విడమరిచి చెప్పేవరు. ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచిన బుర్ర లక్ష్మీరాజం గౌడ్. ఆయన రఘవపట్నం గ్రామానికి చెందిన వారు కావడం రాఘవపట్నం గ్రామ ప్రజలందరికీ గర్వకారణం. ఆయన కొన్ని దశాబ్దాల పాటు ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటివారికి బోధించటం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా నమ్మిన వ్యక్తి లక్ష్మీరాజం గౌడ్. కష్టమైన అంశాన్ని కూడా తన పాఠశాలలోని విద్యార్థులకు , తన సొంత గ్రామమైన రాఘవపట్నంలోని విద్యార్థులకు , గ్రామ ప్రజలకు అతి సులభంగా అర్థమయ్యే విధంగా జీవితంలో మంచి నడవడికను ఏర్పరచుకొని ఎలా ఎదగాలి , ప్రజలకు తమకు తోచినంత సహాయ సహకారాలు అందించాలని బోధించేవారాయన. గ్రామంలోని ప్రతి ఆలయ పూజా కార్యక్రమంలో చురుకుగా ముందుండి పాల్గొనేవారు. పాఠశాలలో సలహాదారునిగా, గ్రామపంచాయతీలో కో-ఆప్షన్ మెంబర్ గా సేవలు పలు సూచనలు అందించారు. ఉపాధ్యాయుడి బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదే. అలాంటి బోధనావృత్తికి తలమానికంగా నిలిచిన బుర్ర లక్ష్మీరాజం గౌడ్ 22-08-2020 మరణించారు. తన విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న గ్రామ పెద్దలు తను మరణించాడు అన్న విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నామని మాలోనే ఒకరిగా కలిసిమెలిసి ఉంటూ తను చెప్పినటువంటి మంచి మాటలు గుర్తొస్తున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతమైన సమ్మె



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఫిబ్రవరి 16 ( నిజం చెపుతాం ): కల్వకుర్తి మండలం మరియు ఉరుకొండ మండలం పరిధిలోని గ్రామాలైన మార్చాల ,యంగంపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరల చట్టం రుణవిమోచన బిల్లు తేవాలని.అదేవిధంగా కల్తీ విత్తులు ,పురుగుమందుల బాధ నుండి రైతులను ఆదుకోవాలని ,స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ను అమలు చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ ఆయా గ్రామాలలో సమ్మె నిర్వహించారు. కార్మిక ,కర్షకులు ఐక్యత వర్ధిల్లాలని దానితోనే కేంద్రం దిగి వస్తుందని. లేకుంటే కేంద్రాన్ని దింపుతామని రైతులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్, యాంగంపల్లి లో విజయ పాలసెంటర్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి ,వెంకటాపూర్ లో వెంకట్ రెడ్డి ప్రతి గ్రామంలోనూ అనేకమంది రైతులు పాల్గొన్నారు. రైతు సంఘం డిమాండ్ చేస్తున్న అన్ని డిమాండ్లను వెంటనే తీర్చాలని అందుకే రైతులు సంఘం కడుతున్నామని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు.

## ఘనంగా జెల్లీ మోహన్ జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ( నిజం చెబుదాం )చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెల్లీ మోహన్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసం వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ తొలి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, చిలకానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గజ్జల సత్యరాజ్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నెర్లం భాస్కర్ గౌడ్, గుడి మధుసూదన్ రెడ్డి, కొంపల్లి రవీందర్, కోల రవికుమార్ గౌడ్, నర్సింగ్ రావు, శేఖర్, రాజ్యలక్ష్మి, జల్లి ప్రశాంత్, విజయ్, అజయ్ కుమార్ గౌడ్ ,తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప్పల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా జి ఆంజనేయులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ( నిజం చెబుతాం ) గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి బదిలీ అయి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గా జి ఆంజనేయులు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు, అధికారులతో రాజకీయ నాయకులతో కలుపుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తానని అన్నారు, దశలవారీగా ప్రతి డిపార్ట్మెంట్తో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్తాన ని అన్నారు,

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్



ధర్మపురి నియోజకవర్గం :ఫిబ్రవరి 16:(నిజం చెపుతాం) మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు మన కటారి చంద్రశేఖర రావు గారిని తీసుకువెళ్లిన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఈనెల 21న కటారి చంద్రశేఖర రావు ప్రథమ పుత్రిక చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి శ్రీ రాధ, ప్రణయ్ రావుతో జరగబోవు కళ్యాణానికి కళ్యాణ శుభలేఖ అందజేసి మర్యాదపూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కలిసిన జగిత్యాల జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గొల్లపల్లి మండల మాజీ జడ్పిటిసి మాజీ ఎంపీపీ మాజీ సింగల్ విండో చైర్మన్ శ్రీ కటారి చంద్రశేఖర రావు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్కి కృతజ్ఞతలు చెప్పిన కటారి చంద్రశేఖర రావుజ

## శివనామస్మరణ మొక్షానికి మార్గం



నారాయణపేట ఫిబ్రవరి 16 నిజం చెపుతాం :- శివ నామస్మరణ మొక్షానికి మార్గమని భువి కైలాసమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిల దర్శనం మానవజన్మ కు సార్తకమని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య శబరి పీఠం సన్నిధానం గురుస్వామి జంగిటి వెంకటేష్ అన్నారు శుక్రవారం పట్టణం లో ని సింగర్ బేస్ వీధిలో జంగిటి మల్లేష్ గురుస్వామి ఆధ్వర్యంలో శివదేవుని పటం పూజ అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి శివ స్వాములతోపాటు కాలనీ ప్రజలకు అన్నప్రాసద వితరణ చేశారు అనంతరం గురుస్వాములను కాకర్ల భీమయ్య శాలువ తో సత్కరించి జ్యోతిర్లింగాల చిత్రపటాన్ని అందించారు ఇకార్యక్రమంలో గురుస్వాములు గౌరీశంకర్, నాగరాజు, శ్రీనివాస్ ,శ్రీధర్ ఆనంద్, రాము, గంగు, నాగభూషణం, ప్రకాష్, సాయిలు, మల్లు దుర్గ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక సమావేశం మందిరం ఏర్పాటుకు శంకుస్థాపన

**- శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ పచ్చలకూరి ప్రకాష్.**





నేరేడుచర్ల ఫిబ్రవరి 16 /నిజం చెపుతాం న్యూస్/ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్లలో సి .ఎస్ .ఆర్ నిధులు 12 లక్షల రూపాయలతో మంజూరైన సమావేశ మందిరము మున్సిపల్ చైర్మన్ శ్రీ బచ్చలకూరి ప్రకాష్ చే శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ లో నూతనముగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిషనర్ గార్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఅధికారులు సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎంపీపీభూక్య గోపాల్ నేరేడుచర్ల జడ్పిటిసి రాపోలు నరసయ్య . నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ శ్రీ అశోక్ రెడ్డి ,వైస్ చైర్మన్ శ్రీమతి అలక సరిత సైదిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి , ఆర్.నాగయ్య పాలకువీడు ఎం పి టి సి ఉపేందర్ , వైద్యాధికారి డాక్టర్ పి.నాగిని,డాక్టర్ ఆర్.శృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ మధు,సూపర్ వైజర్ శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్ మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గా ఎడవెల్లి అశోక్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



నేరేడుచర్ల ఫిబ్రవరి 16/ నిజం చెపుతాం న్యూస్/:నేరేడుచర్ల మున్సిపాలిటీ కమిషనర్ గా ఎడవెల్లిఅశోక్ రెడ్డి నియమాకం ఎన్నికల నియమాలు నిబంధనలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులు బదిలీ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ బదిలీలో భాగంగా గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు మంచిర్యాల జిల్లా కు ట్రాన్ఫుర్ కావటం వల్ల ప్రస్తుతం నేరేడుచర్లమున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా పని చేస్తున్న ఎడవెల్లి అశోక్ రెడ్డి ని మున్సిపల్ కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాలు జారీ చేసినది. నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ అశోక్ రెడ్డి కి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితా సైదిరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలో లీడర్ కొణతం చిన్న వెంకటరెడ్డి కమిషనర్ అశోక్ రెడ్డి కి మున్సిపల్ కౌన్సిలర్ల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ఎలాంటి సమస్యలు ఉన్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకసరితా సైదిరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధుల సహాయంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తానని అన్ని రకాల రాజకీయ పార్టీ నాయకులకు సహకరిస్తానని ఇలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తారని తాగునీటి సమస్య ఉన్న పరిశుభ్రత సమస్య ఉన్న పై అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి. గతంలో ఇక్కడ మున్సిపల్ మేనేజర్ గా పనిచేసిన అనుభవం ఉన్నదని మున్సిపాలిటీలో అన్ని రకాల సమస్యలను కరోనా టైం లో కూడా నేను ఇక్కడ పని చేశాను ప్రజలు బాగా సహకరించారు ఈ మున్సిపాలిటీలో రాజకీయ నాయకులు ప్రజలు ప్రభుత్వ అన్ని శాఖలఅధికారులు పత్రికవిలేఖరులు మున్సిపాలిటీ సహకారంతో ప్రజలకు న్యాయం చేస్తానని మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించటం నాకు ఎంతో సంతోషంగా ఉందని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి రణపంగా నాగయ్య ఎస్ కే భాష జితేందర్ రెడ్డి నాగవగణి నారాయణ లలితా భరత్ షానాజ్ కరీముల్లా కొడమ గుండ్ల సరితా నగేష్ కుంకుసులోచన శ్రీనివాస్ తాళ్లూరి సాయిరాం మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్తో గుడిసె దగ్ధం

**- లక్ష రూపాయల ఆస్తి నష్టం**





మొదటి ప్రతినిధి ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని కూడా తండాలో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరగడంతో పూర్తిగా గుడిసె దగ్ధమై 2 మేకలు, తులం బంగారం, సుమారు 12 వేల రూపాయలు మొత్తం కలిపి లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. మొదటగా సందర్శించిన స్థానిక డి జె ఎఫ్ జర్నలిస్టు నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. బాధితులు పూలమ్మ తల్లి, గుగులోతు మాజీ తెలిపిన వివరాల ప్రకారం... గత కొంతకాలంగా కూలి పని చేస్తూ గుడిసెలో జీవితం సాగిస్తున్నది. గురువారం రాత్రి ప్రమాదవశాత్తు కరెంటు వైర్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఒక్కసారిగా మంటలు చిలరేగి, వైరు తగలబడుతూ, గుడిసపై పడడంతో గుడిసె పూర్తిగా దగ్ధం అవ్వడంతో గుడిసెలో ఉన్న ఇంటి సామాన్లు, మేకలు ,బంగారం డబ్బులు కలిపి సుమారు1 లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై తుంగతుర్తి తాసిల్దార్ కార్యాలయం నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా ఆ పేద గిరిజన కుటుంబానికి నీడ నిలువు కావాలంటే ఒక చిన్నపాటి ఇల్లు కావాల్సిందే. కావున దాతలు ,వివిధ పార్టీ రాజకీయ నాయకులు , జిల్లా కలెక్టర్ ముందుకు వచ్చి, ఆ పేద బాధితురాలిని ఆదుకోవాలని గ్రామస్తులు, మేధావులు మండల ప్రజలు కోరుతున్నారు

## కెసిఆర్ తో సహా నాటి క్యాబినెట్ మంత్రులందరిని అరెస్టు చేయాలి



ఆత్మకూర్ ఎస్ ఫిబ్రవరి 16 (నిజం చెబుతాం): కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాగ్ నివేదిక ఇచ్చిన సమాచారం ఆధారంగా వెంటనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాటి అతని క్యాబినెట్ మంత్రులందరినీ వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నాయకులతో కలిసి ఈరోజు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కెసిఆర్ అక్రమాలకు పాల్పడుతున్నాడని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం మొదటి నుండి ఆధారాలతో సహా చెబుతున్నాడని అయినా ఏవీ లెక్క చేయని కేసీఆర్ కమిషన్లకు కక్కుర్తి పడి వేలకోట్ల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. తాము గొప్పగా చెప్పుకుంటున్న కాలేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన ఘట్టమైన మేడిగడ్డ పునాదుల నుండి నెర్రలు బాసి కృంగిపోయిందని ఈరోజు ఆ ప్రాజెక్టు ఉపయోగం లేకుండా పోయిందని దాని ఆధారంగా నిర్మించిన మిగతా బ్యారేజీలు లిఫ్టులు రిజర్వాయర్లు వాటి కోసం వెచ్చించిన వేలకోట్ల రూపాయలు వృధా అయిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ హయాంలో జరిగిన తప్పును ఒప్పుకొని ప్రజలను బహిరంగ క్షమార్పణ కోరాల్సింది పోయి ఇంకా కెసిఆర్ దబాయింపులకు బుకాయింపులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు తండు రాములు గౌడ్, ఎస్ టి సెల్ జిల్లా కార్యదర్శి జాటోతు శ్రీను నాయక్ ,విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ ,యువజన సమితి ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం యాకోబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వం

**- దేశవ్యాప్త కార్మికుల సమ్మె కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో.**
**- అన్ని రకాల కార్మిక సంఘాలు పాల్గొన్నారు.**
**- తెలంగాణ రాష్ట్రరైతు సంఘం నాయకులు**
**- పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ**
**- కార్మికుల కష్టం దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం.**



నేరేడుచర్ల ఫిబ్రవరి 16 /నిజం చెపుతాం న్యూస్/:నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో సిఐటి దేశవ్యాప్త కార్మిక సంఘం సమ్మెలో మాట్లాడుతున్న పారపల్లి శేఖర్ రావు రైతు సంఘం నాయకులు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ దేశ సంపదన కొల్లగొడుతుందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అల్ ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని, ఎనిమిది గంటల పని విధానానికి బదులు 12 గంటల పని విధానం అమలు చేయాలని చూస్తుందన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే ప్రజా పోరాటాల ద్వారానే కాపాడబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నాగేష్, వ్యాకాస జిల్లా అధ్యక్షులు ధూళిపాల ధనుంజయ నాయుడు, కుంకు తిరుపతయ్య, పాతూరు శ్రీను, ఎడ్ల సైదులు, మీనయ్య, శ్రీను, కత్తి శ్రీనివాస్ రెడ్డి, రావుల సత్యం, మధ్యాహ్న భోజన కార్మికులు మంగమ్మ ఆశా వర్కర్లు తులసి, సీత, ధనలక్ష్మి మరియమ్మ ఆటో యూనియన్ కార్మికులు పెయింటింగ్ కార్మికులు లారీ యూనియన్ కార్మికులు, హమాలీలు మరియు ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులంతా పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా సేవలు అందించి ప్రజలకు చేరువ కావాలి

**- నూతనంగా బదిలీపై పాలకవీడు పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సై లక్ష్మీ నరసయ్య ఘనంగా సన్మానం.**



పాలక వీడు ఫిబ్రవరి 16/ నిజం చెపుతాం న్యూస్/: పాలకవీడు మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై లక్ష్మీ నర్సయ్య గారిని మర్యాదపూర్వకంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ బృందం కలిసి సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించి పాలకీడు ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు .అసాంఘిక కార్యక్రమాలను సంఘ వ్యతిరేక శక్తులను నిర్భయంగా రాజకీయ ఒత్తిడి లొంగకుండా అణిచివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి సిపిఎం సీనియర్ నాయకులు ముషం నరసింహ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య సిపిఐ ఎం మండల నాయకులు వద్దే సైదయ్య ఎర్రడ్ల మల్లారెడ్డి తోరికొండ వెంకటేశ్వర్లు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సమ్మె లో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు

**- కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి అధ్యక్షుడు షేక్ సైదా**



హుజూర్నగర్ ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న హక్కులను కాలువ రాస్తూ తీసుకొచ్చిన కోడ్ లను రద్దు చేయాలని తలపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా శుక్రవారం హుజూర్నగర్ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతు తెలుపుతూ భవన నిర్మాణ కార్మికులు అందరూ సమిష్టిగా తమ పనులను నిలిపివేసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘాల హక్కులను కాల రాసేలా నూతన విధానాల పేరిట మోడీ కార్పొరేట్ వ్యవస్థలకు మేలు చేసేలా చట్టాలను రూపొందించడం సరైంది కాదని వాటిని రద్దు చేయకుంటే రానున్న ఎంపీ ఎలక్షన్లలో కార్మికులందరూ ఏకమై మోడీని గద్దె దించేందుకు సిద్ధమవుతారని హెచ్చరించారు. శ్రామికుల శ్రమను దోచుకునేందుకు కుట్రలు పన్నుతున్న బీజేపీని 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం నందు గౌరవాధ్యక్షులు బంకా శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యక్షులు పెద్దబ్బాయి, మన్నెం సైదులు ప్రధాన కార్యదర్శి వినాయకరావు ,సహాయ కార్యదర్శి నరసింహ రావు ,గౌరవ సలహాదారుడు రాధా రెడ్డి ,కోశాధికారి ఏలియా ,పిట్టల రమేష్ ,రాడ్ బెండింగ్ వెంకన్న ,రాడ్ బెండింగ్ శీను, రాడ్ బెండింగ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి



తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 16( నిజం చెపుతాం) పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ప్రయత్నిస్తున్నదని,దాన్ని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారాం నాయక్ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంద్ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పొరేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించడం లేదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. దేశసంపదను స్వదేశీ విదేశీ దోపిడీదారులకు అప్పచెబుతుందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను,నిరుద్యోగ సమస్యను అదుపు చేయలేకపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శ్యాంసుందర్, పున్నయ్య,కోట రామస్వామి, సిఐటియు నాయకులు పల్లా సుదర్శన్,అంతయ్య,ఎల్లయ్య, దేవరాజ్,ముత్తయ్య,బిల్డింగ్ వర్కర్స్ నాయకులు నాగేష్,ప్రభాకర్,శేఖర్,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,గొడ్డలి నరసయ్య,కాసర్ల దుర్గయ్య,పరుశురాం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తడకమల్ల సంజీవ,షేక్ కాశీం, బాలకృష్ణ, సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన నాయకులు మల్సూరు,సి పి యు ఎస్ ఐ నాయకులు మట్టపల్లి లింగయ్య, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



ఆత్మకూర్ ఎస్ ఫిబ్రవరి 16 (నిజం చెబుతాం): దేశవ్యాప్తంగా రైతు కార్మిక చట్టాల సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగిన బందు నిర్వహించారు, ఆత్మకూరు గ్రామంలో గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, ఎమ్మార్వో ఆఫీస్, ఎండిఓ ఆఫీస్, బందు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల నాయకులు, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, దశరథ ,యాతాకుల వెంకన్న, దేగల వెంకటకృష్ణ, విజయ రెడ్డి, అబ్బ గాని బిక్షం,తదితరులు బందు లో పాల్గొనడం జరిగింది.

## అడుగంటిన జలాలు.. ఎండిపోతున్న వరి పొలాలు

**- అడుగంటిన ఆశ ...తప్పని వరిగోస..!**



పెన్ పహాడ్ ప్రతినిధి ఫిబ్రవరి 16 (నిజం చెప్తాం):అడుగంటిన జలాలు ఎండిపోతున్న వరి పొలాలు. రైతుకు అడుగంటిన ఆశ తప్పని వరిగోస. మండల పరిధిలోని మాచారం గ్రామ పరిధిలో దొంగరి అరవిందు వరి పొలము గొర్ల కాపరికి మేపుకొనుటకు పది ఎకరాల పొలం ఇచ్చినారు. వివరాలలోకి వెళితే రైతు దొంగరి అరవిందు పది ఎకరాలలో వరి సాగు చేశారు. పంట ఏపుగా పెరిగింది ఈ నెలాఖరు వరకు నీళ్ళు అందిస్తే పొలం అంతా పంట చేతికి వస్తుంది. కానీ సాగర్ నుంచి నీళ్లు రాకపోవడంతో పొలంలో భూమిపై పగుళ్లు ఏర్పడ్డాయి బోరు బావి కూడా ఒట్టిపోయింది. పంటను అలాగే వదిలేస్తే ఎండిపోయి పనికిరాకుండా పోతుందని ఆలోచించి బోలక సైదమ్మ అనే గొర్ల కాపరికి మేత కొరకు శుక్రవారం ఇచ్చినారు. మహాత్మా గాంధీ లిఫ్టు చివర గ్రామాలైన ధూపహాడ్, లింగాల, బొలిశెట్టి గూడెం, అగ్రహారం, మేడారం. బక్కయ్య గూడెం. పూర్తిగా పంటలు ఎండిపోతున్నాయి .శ్రీరామ్ సాగర్ కాలువల ద్వారా నీళ్లు రాక గాజుల మల్కాపురం, న్యూ బంజర హిల్స్, నూర్జంపేట, చీదెళ్ల, ముకుందాపురం, మాచారం, పెన్ పహాడ్, గ్రామాలతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో బోరు బావులు చెరువులు ఒట్టిపోవడంతో రైతులంతా ఇలా హరిగోశ పడుతున్నారు వెయ్యిలలో పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి చేలు చేతికందే దశ లో ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు ఇంతటి తీవ్ర విపత్తును గత 15 సంవత్సరములలో చూడలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వందల ఎకరాలలో వరి పంట ఎండిపోతుంది ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి రైతు సోదరులను ఆదుకోవాలని గ్రామీణ రైతులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



పెన్ పహాడ్ ప్రతినిధి ఫిబ్రవరి 16 నిజం చెప్తాం ) పెన్ పహాడ్ మండలం మహమ్మదాపురం గ్రామంలో పొలం వద్ద విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి వివరాల్లోకి వెళితే పెన్ పహాడ్ మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన బొలిశెట్టి లింగయ్య (65) తండ్రి మల్లయ్య తన సొంత పొలం వద్ద నీరు పెడుతుండగా విద్యుత్ షాకు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అరెస్ట్ చేసిన వెంటనే కోర్టు లో ప్రవేశ పెట్టాలి



ఆలేరు ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) ఫిబ్రవరి 14న బయ్యారం ప్రాంతం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ కుర్సం వజ్జయ్య వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోపన్న దనసరి సమ్మయ్య లతో పాటు మరో ఇద్దరిని పోలీసులు కస్టడి లోకి తీసుకోన్నట్లుగా తెలుస్తున్నదని వారి ప్రాణాలకు ఎలాంటి హాని తలపెట్టకుండా, వెంటనే వారందరిని కోర్టు కు హాజరు పర్చాలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్,అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి కళ్లెపు అడవయ్య,పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ రైతు కూలి సంఘం నాయకులు మామిడాల బాల మల్లేష్,కైసా రామదాసు,బాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 16 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి సిసి రోడ్లు వేయుటకు మంజూరు చేయించారు. ఈ పనులను నారాయణపురం మండల ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి పాల్గొని,పనులను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యం,ఎంపీటీసీ మర్రి వసంత,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మండల కార్యదర్శి జెల్లా మార్కండేయ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేప ప్రవీణ్ రెడ్డి,అదేవిధంగా పుట్టపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ, కార్యదర్శి పిట్ట కృష్ణ, గంజి కృష్ణయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ పెంబల కృష్ణ,బొల్లెపల్లి లక్ష్మణ్,సామల మార్కొండయ్య, పుట్టపాక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దామర్ల వాసు,కొత్త విజయ్ కుమార్,పానుగంటి గోపి, జోకు స్వామి,బాదరాజు లక్ష్మణ్,గూడ పవన్,గంజి వెంకటేశం,గోలి సాంబయ్య,పెంబళ్ల నాగరాజు,కర్నాటి ఉమా,మిరియాల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివభక్త మార్కండేయ స్వామి 38,వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,ఫిబ్రవరి 16 (నిజంచెపుతాం): చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11,వ వార్డులో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి 38,వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనారుషి స్వామి వారల కళ్యాణ మహోత్సవము పూజ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం చైర్మన్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహా%ఉ%లక్ష్మి దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, బొడిగే బాలక్రిష్ణ, నాయకులు మాజీ ఎంపిపి చిక్క నరసింహా,బొబ్బిల్ల మురళి,బడుగు మాణిక్యం,గోషిక వినయ్, స్వామి,అంజయ్య, గుర్రం పాండురగం, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదానం

**- అన్నదాన నిర్వహించిన వెల్గ జ్యోతి దామోదర్ రెడ్డిదంపతులు**



చౌటుప్పల్,ఫిబ్రవరి 16(నిజంచెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధి వలిగొండ రోడ్డు లో గల నూతన శివాలయం నందు శివ స్వాములకు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని వెల్గ జ్యోతి దామోదర్ రెడ్డి దంపతులు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదానం చేయుట పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,రమణ,మహేష్, వనిత,రాధా, అమృతమరియు గురు స్వాములు ఆదిమూలన శంకర్,జాలు శంకరయ్య,బండి స్వామి,దోటి రమేష్,వెంకటరమణ, సుంకయ్య,వీరమల్ల దాస్,సురేందర్ స్వామి,మధు, సాయి,విగ్నేష్, భాను,శ్రీకాంత్, సత్తయ్య,అర్చకులు సంతోష్ కుమార్ సేవకురాలు లక్ష్మమ్మ మాత శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనం ఆకస్మిక తనిఖీ



రామన్నపేట ఇంచార్జి ఫిబ్రవరి 16,(నిజం చెపుతాం) మండల కేంద్రంలో గల 108 అంబులెన్స్ ను అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దిన్, జిల్లా ఈఎంఈ శివరామ్ వాహనాన్ని తనిఖీ నిర్వహించి పలు సూచనలు చేశారు. వాహనంలో వైద్య పరికరాలు పలు రికార్డులను పరిశీలించి అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని, రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి వీరమని పైలట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని బంజారాహిల్స్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం టెక్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్ స్కిల్స్ మరియు కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న 2021-2024 షేక్ ముజీబ్ ఎంపికైనందుకు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత కోర్సులతో పాటు ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ లను విద్యార్థుల సంకేతిక వికాసానికై ఖచ్చితంగా సహాయపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. డిగ్రీ కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలిపారు. శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ బాబా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. ఉచిత కోర్సులకు మరియు ఉద్యోగాలకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ కోర్సులతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్ యాజమాన్యానికి ప్లేస్మెంట్ అధికారి మహమ్మద్ మోయిన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు శ్రావణ్ రెడ్డి మహేందర్ మాధవి రామకృష్ణ పరశురాములు దీపికా హారిక స్రవంతి రామాంజనేయులు శ్రీకాంత్ ప్రియాంక ప్లేస్మెంట్ డ్రైవ్ లో విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాదాద్రి అభివృద్ధి నిధుల దుర్వినియోగంపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలి

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**- ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చ**



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి16(నిజంచెపుతాం)ఆలేరు నియోజకవర్గ సాగు, తాగునీటికి నోచుకోలేదని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం అసెంబ్లీలో ఆయన ఆలేరు నియోజకవర్గం సమస్యల గురించి చర్చించారు.గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గంధ మల్ల ప్రాజెక్టును ప్రపోజ్ చేశారని చెప్పారు.బస్వాపురం ప్రాజెక్టును 0.8 టీఎంసీలకు చేస్తే సుమారు 1.88 లక్షల ఆయకట్టు సాగులోకి వచ్చేదని చెప్పారు.గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లుగా ఈ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్వాపురం ప్రాజెక్టును 2017లో 9.8 టీఎంసీలకు పెంచుతున్నట్లు ప్రకటించి ఒక రూపాయి కూడా నిధులను విడుదల చేయలేదన్నారు.సూర్యాపేట జిల్లాకు నీళ్లు తీసుకోపోవడం కోసం స్వలాభం కోసం పెంచారని ఆరోపించారు.దీని వలన ఈ ప్రాంతానికి నీరు రాకపోగా బస్వాపురం,రుస్తాపురంతో పాటు మరి కొన్ని గ్రామాలు పూర్తిగా ముంపుకు గురి అవుతున్నాయన్నారు.గంధ మల్ల ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 10 మండలాలు సస్యశ్యామలం అవుతాయని,దీనిపై దృష్టి సారించి ఈ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో దాదాపు 1500 కుటుంబాలు నిర్వీర్యం అయ్యాయని,వారు అన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అభివృద్ధి పేరుతో రూ. 1400 కోట్లు ఖర్చు చేసి 50% నిధులు స్వలాభం కోసం వాడుకున్నారని దీనిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించి జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరారు.యాదాద్రి అభివృద్ధి పేరుతో ఉపాధి కోల్పోయిన బాధితులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సీఎంను కోరారు.మండలం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు అక్కడ స్వంత ప్రభుత్వ పవనాలు ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లంతా గుంతలమయంతో అధ్వానంగా తయారయ్యాయని, రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

## చిన్న మేడారంలో ఒక గద్దెపై ఆకులు ఎండిన చెట్టు,మరొ గద్దెపై పచ్చగా ఆకులతో చెట్టు

**- మిగతా వేప చెట్ల మాదిరిగానే ఆకులు ఎండిపోయాయన్న భక్తులు**



రాజపేట,ఫిబ్రవరి16( నిజంచెపుతాం) రాజపేట మండలం చిన్న మేదారం రెండు గద్దల పైన ఉన్న చెట్లలో ఒక చెట్టు ఆకులు ఎండిపోవడం మరో చెట్టు ఆకులు పచ్చగా ఉండడం పట్ల చర్చ మొదలైంది. ఈ విషయంపై పలువురు భక్తుల మాట్లాడుతూ అన్ని వేప చెట్ల మాదిరిగానే గద్దెల పైన ఉన్న చెట్టు ఆకులు కూడా ఎండిపోయాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా నిబంధనలకు విరుద్ధంగా జాతరలో ఎలాంటి మద్యం విక్రయించకూడదని అనుమతి లేదని,మద్యం విక్రయించిన వారిపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. మద్యం విక్రయించే వివరాలను ఆధారాలతో తమకు తెలియజేసి సహకరించాలని కోరారు. జాతర నిర్వాహకులలో ఒకరైన సంపత్ మాట్లాడుతూ దేవాదాయ శాఖ పరిధిలోకి ఈ చిన్న మేదారం జాతరను కలుపుకోవాలని సంబంధిత అధికారులను కోరుతూ,ఈసారి జాతర ముగిసిన వెంటనే అందుకు సంబంధించిన విజ్ఞాపన పత్రాన్ని దేవాదాయ శాఖ అధికారులకు అందజేయనున్నట్లు చెప్పారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామికం

**- ఆర్డీవో కు వినతి**

**- బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్**





చౌటుప్పల్,ఫిబ్రవరి 16(నిజం చెపుతాం): ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామికమని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు.బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును నిరసిస్తూ మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండల అధ్యక్షుడు ఎర్ర దానయ్య మరియు మున్సిపల్ అధ్యక్షుడు సుక్క లింగస్వామి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారిపై శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారిపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి సమయంలో చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు చర్చిని కూలగొట్టి క్రిస్టియన్, మైనారిటీ దళితులపై దాడి చేశారని గుర్తు చేస్తూ, ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాల దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి వెళు తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీసులు అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అరెస్టు చేయడం కాంగ్రెస్ ద్వంద వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు.మత స్వేచ్ఛ కలిగిన సెక్యులర్ దేశంలో క్రిస్టియన్,మైనార్టీ చర్చిలను కూలగొట్టడం, మైనార్టీలు, దళితులపై ఆర్ఎస్ఎస్,బిజెపి గుండాలు దాడి చేస్తే ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్రజాస్వామిక విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అవలంబిస్తుందని ఆరోపించారు. త్వరలోనే ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హితవు పలికారు.తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపాలని,బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బాధితుల పక్షాన న్యాయం జరిగేంత వరకు క్షేత్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం బీఎస్పీ నాయకులు సీనియర్ నాయకుడు మస్కు నర్సింహా,మహిళా నాయకురాలు కత్తుల పద్మ,మున్సిపల్ ఉపాధ్యక్షుడు కత్తుల నరసింహ,మండలం ఉపాధ్యక్షులు మాధ రమేష్,తూర్పింటి రాములు,సుక్క రాములు,విజయ్, ఎర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, ఎంపీడీవో లను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు





వలిగొండ ఫిబ్రవరి 16, (నిజం చెపుతాం) మండలంలో ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై మహేందర్ లాల్ మరియు ఎంపీడీవో జితేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వెల్వర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, మత్స్యశాఖ చైర్మన్ చెవ్వ వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి, విద్యా కమిటీ చైర్మన్ కడవేరి యాదగిరి, యూత్ అధ్యక్షుడు మల్లం నరేష్, బుడిగే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల లింగస్వామి ని సన్మానించిన మార్కండేశ్వర దేవస్థాన కమిటీ



సంస్థాన్ నారాయణపురం ఫిబ్రవరి16 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర దేవస్థానం 25వ వార్షికోత్సవం జాతర సందర్భంగా నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, మార్కండేయ స్వామి ని దర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు సురేపల్లి కుచేలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశం,ఏలే నరసింహ్మా,సురపల్లి సుందరయ్య, సంగిశెట్టి ధనుంజయ,చిలుకూరి శ్రీనివాసులు,దేవస్థానం కమిటీ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి మహేష్,విమల,దంపతులకు సన్మానం ...** సంస్థాన్ నారాయణపురం ఫిబ్రవరి 16 (నిజంచెతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ స్వామి యొక్క జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైనది. ఈ యొక్క జాతరకు గత 5 ఐదు సంవత్సరాల నుండి అన్నదాతగా నిలిచినటువంటి నాంపల్లి మహేష్,విమల దంపతులు. వీరికి దేవస్థానం అధ్యక్షులు సురేపల్లి కుచేలు, దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం,కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి,ఏలే నరసింహ్మా,చిలుకూరి అంజయ్య,మేకని యాదగిరి, చెరుపల్లి లక్ష్మయ్య,దోర్నాల అంజయ్య,ఏలే ఉమాశంకర్,మిర్యాల రాజరత్నం, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.



**అన్నదాన కార్యక్రమం....** సంస్థాన్ నారాయణపురం ఫిబ్రవరి 16 (నిజం చెవ్పుతాం): సంస్థాన్ నారాయణపురం శ్రీ మార్కండేశ్వర దేవస్థానం 25వ వార్షికోత్సవ జాతరలో అన్నదానం చేయించిన నాంపల్లి మహేష్,విమల దంపతులు. వీరు గత 5 ఐదు సంవత్సరాల నుండి నిర్విరామంగా అన్నదానం చేయిస్తున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు,సూరె పెల్లి కుచెలు, దేవస్థాన కమిటీ ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సూరపల్లి జవహర్,గర్దాస్ రాఘవేంద్ర,రంజిత్, అమిత్, నిచ్చల్,గుంటి మురళి,దోర్నాల శివ స్వామి,గంజి ఉమాకాంత్,సింగం కృష్ణ,దేవస్థానం కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర క్రీడలకు యాదాద్రి భువనగిరి జట్లు



ఆలేరు ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) ఫిబ్రవరి 11వ తారీఖున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ బాల బాలికల జట్లు సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సెలెక్ట్ అయినా జట్లు ఫిబ్రవరి 16వ తేది నుండి 19వ తేదీ వరకు సూర్యాపేటలో జిల్లా చింతలపాలెం లో జరుగు రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న జట్లకు వీడ్కోలు పలికినట్లు సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు పూల నాగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.క్రీడాకారులకు క్రీడా దుస్తులు రేగు బాల నర్సయ్య అందజేశారు.అలాగే బస్సు రవాణా ఖర్చులకు అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం,కాంగ్రెస్ నాయకులు లోకేష్,కాసుల భాస్కర్,అసోసియేషన్ కోశాధికారి గంధమాల కుమార్,సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్,సురేందర్,మంగళగిరి నరేష్,యాట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



తూర్కపల్లి : ఫిబ్రవరి 16(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధ్యానబోయిన నవీన్, ప్రవీణ్ ల మాతృమూర్తి నర్సమ్మ గారు బుధవారం రోజున అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే నవీన్, ప్రవీణ్ లను బీరకాయల అనిల్ దొర, విజయ ఫార్మ అధినేత గొప్ప లింగ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం విజయ ఫార్మ అధినేత గొప్ప లింగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల ఐలయ్య, బాలయ్య, ధ్యానబోయిన మల్లేష్, ఉపేందర్,పాల నరేష్, బైరి వెంకటేష్,బిక్షపతి చారి,నల్ల శ్రీరాములు,గాదె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిని కలిసిన ఎట్టి వెంకన్న

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన, మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అశావాహి ఎట్టి ఏంకన్న**




గూడూరు మండల రిపోర్టర్ ఫిబ్రవరి 16. (నిజం చెపుతాం):- శుక్రవారం రోజున తెలంగాణ ఇన్చార్జి దీపా దాస్ మున్షి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా, ఈరోజు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కలిసి, మహబూబాబాద్ ఎస్టీ పార్లమెటు టికెట్ ఈసారి కాంగ్రెస్ పార్టీ తనకే కేటాయించాలని, ఎట్టి ఏంకన్న కోరారు. 2009 సంవత్సరంలో ఏర్పడిన మహబూబాబాద్ ఎస్టీ పార్లమెటు స్థానంలో ఇప్పడి వరకు, మూడు దఫాలుగా లోక్ సభ ఎన్నికలు జరిగిన, అత్యధిక ఆదివాసీ ఓట్లు కలిగిన ఆదివాసులకు ఇప్పటి వరకు టికెట్ రానందున, ఈసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆదివాసీ అయిన తనకు కేటాయించాలని, మహబూబాబాద్ పార్లమెంటు టికెట్ ఆశావాహి ఎట్టి వెంకన్న కోరారు. దీనిపై తెలంగాణ ఇన్చార్జి దీపా దాస్ మున్షి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఆదివాసి ఎట్టి ఎంకన్న డి.ఇ.కి ఖచ్చితంగా న్యాయం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ తరుపున హామీ ఇచ్చారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్ బ్యూరో ( నిజం న్యూస్) ఫిబ్రవరి,16 : మహబూబాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో . పాఠశాల ప్రిన్సిపాల్ డి. అమరావతి, ఉపాధ్యాయులతో కలిసి తరగతి గదులను, సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను పలకరించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలను చదివించారు. గణిత శాస్త్రం కు సంబంధించిన కొన్ని ప్రశ్నలను విద్యార్థులను అడిగారు, అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పారు. పదవ తరగతి చదివే పిల్లలకు ప్రేరణను కలిగించారు. పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత శాతం రావాలని విద్యార్థులను కోరారు, విద్యార్థులను అభినందించారు. గడచిన పదేళ్లలో విద్యార్థుల ప్రగతి ని మరియు కల్చరల్, స్పోర్ట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతోపాటు కల్చరల్, స్పోర్ట్స్ రంగాలలో రాణించాలని చెప్పారు. పాఠశాలలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు త్రాగే మంచినీరు నల్లాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం గురించి అడిగి తెలుసుకున్నారు . పాఠశాలలో కిచెన్ షెడ్ లేనందున ఆరుబయటే వంట చేస్తున్నామని అదనపు కలెక్టర్ కు పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే బీజేపీని గద్దె దించడం ఖాయం

**- వంగురు.రాములు సిఐటియు రాష్ట్ర కోశాధికారి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16 (నిజం చెప్పుతాం) కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకుంటే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని అన్నారు,జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గాంధీ పార్క్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను సవరించారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విమానయానం, మైనింగ్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేసి ఈ దేశ సంపదను కొల్లగొట్టారని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన కోడులను వెంటనే రద్దుచేసి, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని వెంటనే రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం, ప్రతి కార్మికునికి నెలకు 26వేల వేతనాన్ని ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సదుపాయాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ. 800 ఇచ్చి పనులు జరిగే స్థలం వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని, రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దుచేసి విత్తనాలు ఎరువులు ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం ఆధ్వర్యంలో బీజేపీ ని గద్దె దించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాలు ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి హరిత, ఐ హేట్ యు జిల్లా అధ్యక్షులు రాజేష్, ఎన్ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు మోహన్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, ఉపాధ్యాయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, పశువుద్దీన్ ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మి, షఫీ నవీన్,దిగంబర్ తదితరులు పాల్గొన్నారు

# జాతర లో అధికారులు నిబద్ధత,అంకితభావంతో పనిచేయాలి

**- ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్.**







ఏటూరునాగారం మేడారం ఫిబ్రవరి16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. మేడారం మహా జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మేడారం మహా జాతర పరిధిలో ఎక్కడ ఎక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్టోరల్ ఇంఛార్జి లను వారి సిబ్బందిని అయా ప్రదేశాలు కలుసుకొని వారితో మాట్లాడటం జరిగింది. అక్కడ వారికి విధించిన బాధ్యతలు అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితులు సెక్టోరల్ ఇన్చార్జిలుగా ఉన్నవారు తెలుసుకొని తిరిగి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గారితో సమావేశమైనారు. తదనంతరం సెక్టోరల్ ఇన్చార్జులు గా నియమించబడిన అధికారులు అక్కడ ఉన్న ప్రస్తుత పరిస్థితులు అక్కడ ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది విషయాలను ప్రాజెక్టు అధికారి అంకిత్ సర్ కి అన్ని సెక్టోరల్ ఇంఛార్జి లు వివరించారు.వారి దగ్గర తీసుకున్న సూచనలను పరిగణం లోకి తీసుకొని ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన బాధ్యతలను నిర్వర్తించాలని. అందరు శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర కు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ, జాతర విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, అన్ని వర్గాల వారు సమన్వయంతో మహా జాతరను విజయవంతం చేయాలన్నారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏ మాత్రం విధులలో ఏమరుపాటు గా వ్యవహరించరాదని తెలిపారు. జనసముహం లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు. పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు.పారిశుద్ధ్య సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. శాఖలవారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిఫ్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. జరుపుకోవాలనే .గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవాలందించాలన్నారు. అత్యవసర సేవలు అతి చేరువకు సర్వం సిద్ధం. ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్.భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం ద్విచక్ర వాహన 40 అంబులెన్స్లను గిరిజన మ్యూజియం వద్ద జాతరలో సేవలందించడం కోసం ప్రారంభించడం జరిగిందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ అన్నారు.40 బైక్ అంబులెన్స్ లు,16 108 అంబులెన్స్ జాతరలో24 గంటలు అందుబాటులో ఉంచుతామని భక్తులుఎలాంటి ఆపద వచ్చిన ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) వేణు గోపాల్ , ఐటీడీఏ ఏపీవో వసంతరావు , ఎస్ఓ రాజ్ కుమార్ , డిడి పోచం సెక్టోరల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ లంచ్ అవర్ ధర్నా




ఏటూరునాగారం (ములుగు) నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్న ఆదేశాల మేరకు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో1. ఓ పి ఎస్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని,2. ఇన్కమ్ టాక్స్ 10 లక్షల రూపాయల వరకు పెంచాలని.3. మరియు కాంటాక్ట్ ఔర్సోర్సింగ్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలని,4. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను పూర్తి చేయాలని చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతు ధర్నా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి,డి ఏ ఓ జీవన్ కుమార్,ఏ సునీల్ కుమార్, సుధాకర్, రాజు,లక్ష్మణ్, శ్రీవాణి, నవీన్,రాము, జయసింత,ఇందిరా, కవిత, నాగార్జున,టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా వెలికి తీయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో**
**- టిడబ్ల్యూజేఏ 2024 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ**



స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 16( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా:- జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు అండగా నిలవాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపొ సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి లో శుక్రవారం ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) 2024 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధిగా నిలుస్తున్నారని, అదే స్ఫూర్తితో నిజాలను వెలికితీయడంలోనూ ఉత్తేజ కనపరచాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లాలో గిరిజన జర్నలిస్టులుగా రాణించి డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడం శుభపరిణామం అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింతనూరి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజవత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మహేందర్ నాయక్, జిల్లా ప్రచార సహాయ కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఆంగోత్ చందులాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు తేజావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సార్వత్రిక సమ్మె, ధర్నా

**- బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రైతాంగం, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కిసాన్ మోర్చా రైతు సంఘాలు, అన్ని ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె**



గూడూరు మండల రిపోర్టర్ ఫిబ్రవరి 16. (నిజం చెపుతాం):- శుక్రవారం రోజున దేశవ్యాప్తంగా బిజెపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగం, కార్మిక సంఘాలు, అన్ని రకాల ట్రేడ్ యూనియన్ సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. స్థానిక అంగడి సెంటర్ నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీగా విచ్చేసి, కొద్దిసేపు సెంటర్లో ధర్నా చేపట్టి, బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై నినాదాలు చేస్తూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, ఎం సిపిఐ యు, సిఐటియు, సిపిఎంఎల్ ప్రజాపందా, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నుండి మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, బీరం శ్రీపాల్ రెడ్డి, ఎండి. రసూల్ పాషా, చంటి స్వామి, హెచ్చు శివ, ఎం సిపిఐ యు నుండి నూకల ఉపేందర్ యాదవ్, బంధాల వీరస్వామి, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నుండి భరత్, సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, నాలబాల మల్లేష్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే ఏర్పాటు చెయ్యాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) అదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే ఏర్పాటు చేయాలని నిర్మల్ రైల్వే సాధన కమిటీ ఆహ్వానం మేరకు నిర్మల్ పట్టణంలో విద్యార్థుల భారీ ర్యాలీలో తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ మరియు నిర్మల్ పట్టణ కన్వీనర్ సాయి చరణ్ కో కన్వీనర్ మిథున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ టు ఆర్మూర్ వయా నిర్మల్ రైల్వే లైన్ కోసం విద్యార్థుల భారీ ర్యాలీ



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16 (నిజం చెప్పుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి ఆదిలాబాద్ టు ఆర్మూర్ వయా నిర్మల్ రైల్వే లైన్ కోసం విద్యార్థుల భారీ ర్యాలీ మాకు రైలు కావాలి అనే నినాదంతో ప్రారంభమైంది.ఈ ర్యాలీ నిర్మల్ పట్టణ ప్రధాన పురవీధుల గుండా ప్రయాణించి శివాజీ చౌక్ వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది ఇందులో వేలాది మంది విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది.అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే లైన్ కమిటీ చైర్మన్ ఎంపీ లింగన్న గారు, కన్వీనర్ డా. ఈసవేని మనోజ్ యాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ టు ఆర్మూర్ వయా నిర్మల్ మీదుగా రైల్వే లైన్ కావాలని అందుకోసం విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి రైల్వే లైన్ కోసం బడ్జెట్ కేటాయించి త్వరగా పనులు ప్రారంభించాలని డిమాండ్ చేయడం జరిగింది.అంతేకాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థి రైల్వే లైన్ తీసుకొస్తానని బాండ్ రాసి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.లేకుంటే ఉద్యమం ఉధృత రూపం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి,యాజమాన్యానికి,విద్యార్థి సంఘాల నాయకులకు,మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఫోరం అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,ట్రస్మా అధ్యక్షులు చంద్ర గౌడ్, డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు రైల్వే లైన్ కమిటీ కో కన్వీనర్లు యాటకారి సాయన్న ,నిమ్మ గణేష్, గొజ్జ జనార్ధన్, లక్ష్మణ్ ,శాంతి లాల్ పటేల్, ప్రభాకర్ ,మురళి మనోహర్ రెడ్డి ,మూర్తి ప్రభాకర్, బి.రంజిత్ ,ఇంతియాజ్ అహ్మద్, చాంద్ పాషా ,రవి ,రాఘవులు తదితరులు పాల్గొన్నారు

## మాదిగల జోడో యాత్ర విజయవంతం చేయండి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్ కొరకై ఈనెల 21న అంబర్పేట్ హైదరాబాదులోని మాదిగల జోడయాత్ర మొదటి విడత తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ప్రారంభమవుతుంది ఈనెల 21న మొదటి విడత ప్రారంభమై వరంగల్ లోని 28న మొదటి విడత ముగుస్తుందని నిర్మల్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు దమ్మ మహేష్ తెలిపారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



మ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రములో గల స్థానిక గంగారెడ్డి గార్డెన్ పక్కన నిర్మించిన నూతన వ్యవసాయ సహకార సంఘం భవనన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించి రైతులకు ఈ సహకార సంఘంన్ని వినియోగించుకోవాలని అన్నారు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండు నెలలు గడిచినా రైతుల రైతు బందు ఇంకా అందలేదు ప్రభుత్వం రైతు బందు డబ్బులు సకాలంలో అందించాలి అని అన్నారు..

## లోకేశ్వరంలో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ



లోకేశ్వరం, ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంలో శుక్రవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఐలమ్మ మనుమడు రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్ శంకర్ తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్, సుంకట పోశెట్టి రాష్ట్ర వైస్ చైర్మన్, లోకేశ్వరం రజక సంఘం అధ్యక్షులు ఖాజావన్న, క్యాషియర్ నితిన్,లోకేశ్వరం మాజీ సర్పంచ్ సౌజన్య కపిల్ , మాజీ సర్పంచ్ మేండే శ్రీధర్, రామచంద్రరావు, లోకేశ్వరం ఎంపిటిసి జై సాగర్ రావు పాల్గొన్నారు.

## మోడరన్ ప్రైమరీస్కూల్ లో ఘనంగా వార్షికోత్సవం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఫిబ్రవరి 16.. నిజం చెపుతాం న్యూస్.. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి, సృజనాత్మక కళల పట్ల మక్కువ పెంచడానికి క్రమం తప్పకుండ ప్రతీ విద్యాసంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మోడరన్ ప్రైమరీ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి అన్నారు.శుక్రవారం స్థానిక ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ప్రైమరీ స్కూల్ లో కోలాహాలంగా జరిగిన వార్షికోత్సవంలో చిన్నారులకు జరిగిన పట్టా ప్రధానోత్సవం చూపరులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి.అనంతరం మోడరన్ విద్యాసంస్థల హైస్కూల్, ఇంటర్ విద్య అభ్యసించి ఇటీవలే ఎస్.ఐ.పోస్టుకు ఎంపికైన కారుమూరి సూర్యవంశీ,మేడిశెట్టి లక్ష్మి సత్యవతిలను మోడరన్ విద్యాసంస్థల అధినేత ఇన్స్పైరింగ్ ఐకాన్ పురస్కారంతో సత్కరించారు.అలాగే పది సంవత్సరాలుగా మోడరన్ లో విద్య అభ్యసిస్తున్న 12 మంది పేరెంట్స్ ని డివోటెడ్ పేరెంట్స్ అవార్డుతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ప్రజ్ఞాపాటవాలు చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించడమే అవగాహన సదస్సు యొక్క ముఖ్య లక్ష్యం

**- ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సు ఛైర్పర్సన్, రిటైర్డ్ జడ్జ్ వి శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి.**




ధర్మవరం ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే మా లక్ష్యము అని ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సు చైర్పర్సన్, రిటైర్డ్ జిల్లా జడ్జి వి శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల సబ్ స్టేషన్ లో పట్టణ రూరల్ ఏ రి ది ల ని వినియోగదారులకు ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు దాదాపు 60 మంది దాకా వినియోగదారుడు హాజరై చిన్న, పెద్ద సమస్యలను వారు విన్నవించుకున్నారు. తదుపరి శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై వినియోగదారులకు ఉన్న సమస్యలను తీర్చేందుకే ఈ పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని, రైతులు, ప్రజలుకు గల సమస్యలను విన్నవించుకోవడం జరిగిందని తెలిపారు. ట్రాన్సఫరములు కోరుటకుర్చీ, ఇళ్ల పైన విద్యుత్ వైర్లు గూర్చి, విద్యుత్ లైన్ మార్పులు గూర్చి తోపాటు ఎన్నో సమస్యలు రావడం జరిగిందని తెలిపా రు. మొత్తంలో ఈ పరిష్కార వేదికలో ఐదు సమస్యలు రావడం జరిగిందని, వాటిని ప్రకటించిన గడువు తేదీలోగా కచ్చితంగా చేయాలని తెలుపుతూ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కానీ ఈ ప్రత్యేక పరిష్కార వేదికపై ఇంకనూ ప్రజలకు పూర్తి దశలో అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారుల మీద ఉందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో లైన్ మార్పుల్లో ఒకటి, మూడు ట్రాన్స్ఫర్ములు, ఇళ్లపై పెద్ద లైను మార్పు లాంటి సమస్యలు రావడం జరిగిందని తెలిపా రు. ఏది ఏమైనా వినియోగదారులకు సమస్యలు లేకుండా ఉండేందుకు మరింత కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ-బాలాజీ వెంకటేష్, ఏడిఈ- నాగేంద్ర, ఏఏఓ రామకృష్ణ, విద్యుత్ ఏఈలు ధర్మవరం-డి-1 నాగభూషణ, ఢీ 2 కొండారెడ్డి, రూరల్ ఏఈ జానకి రామయ్య, కార్యాలయ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు



బుక్కపట్నం ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండల తేరు కూడలిలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాయల విగ్రహానికి టిడిపి నాయకులు సంఘ సుధాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలు రాయలసీమలో ప్రముఖ దేవాలయాలు నిర్మించి ఆధ్యాత్మికతకు ప్రాణం ఆయన సేవలో ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, దూర దృష్టితో ఆలోచించి అనేక చెరువులు తవ్వించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు.

## చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



బుక్కపట్నం ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) శ్రీ సత్యసాయి జిల్లా కురుమాల పంచాయతీకి చెందిన పాలెం నజీర్ బాషా కొద్ది నెలల క్రితం ఉపాధిహామీ పని చేస్తుండగా ఆకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నజీర్ బాషా కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్య హసీనా కు ప్రభుత్వం తరుపున మంజూరు అయిన 50000/- యాభై వేల రూపాయల చెక్కు అందజేసి మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటామని భరోసా కల్పించారు.

## జిల్లాలోని అన్ని స్థానాల్లో టీడీపీ జెండా ఎగురుతుంది

**- అన్ని నియోజకవర్గాల్లో సమన్వయకమిటీ సమావేశాలు**
**- ఈనెల 22న జిల్లా స్థాయిలో భారీ బహిరంగ సభ**
**- శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ నేతల తీర్మానం**
**- కష్టపడిన, ఇబ్బందులు పడ్డ కార్యకర్తలకు అండగా ఉంటాం**



రామగిరి ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) వచ్చే ఎన్నికల్లో శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. జిల్లా తెదేపా అధ్యక్షులు బి.కె పార్థసారథి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో చేపట్టబోయే అంశాల గురించి చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పించడం, వారికి ధైర్యం ఇవ్వడం వంటి అంశాల గురించి చర్చించారు. పార్టీ కోసం గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కేసులు భరిస్తూ, ఆర్థికంగా దెబ్బతిన్న నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈనెల 19న నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. అలాగే ఈనెల 22న జిల్లా స్థాయి బహిరంగ సభను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ కనుమరగవుతుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కనీసం డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వంపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని.. మరోవైపు టీడీపీ వస్తేనే తమకు న్యాయం జరుగుతుందన్న భావనలో ఉన్నట్టు చెప్పారు. మరోవైపు వైసీపీతో విసిగిపోయిన ఆ పార్టీ నాయకులు టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి భారీగా చేరికలు ఉంటాయన్నారు. జిల్లాలో నాయకులంతా సమిష్టిగా పని చేసి.. అన్ని చోట్ల టీడీపీ జెండా ఎగురవేస్తామన్నారు...

## హైకోర్టు తీర్పు జగన్ కు చెంప పెట్టులాంటిది

**- రాజధాని ఫైల్స్ చూసి జగన్ రెడ్డి వణుకుతున్నారు**
**- కోర్టు తీర్పుతో మోహం ఎక్కడ పెట్టుకుంటావ్ జగన్ రెడ్డి**
**- రైతులకు చేసిన దోప్రోనికి తగిన మూల్యం చెల్లించుకుంటావ్**
**- మొన్న 3రాజధానులు.. ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ రాజధాని అంటారా**
**- రాజధాని ఫైల్స్ సినిమా పై మాజీ మంత్రి పరిటాల సునీత**



రామగిరి ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) రాజధాని ఫైల్స్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం సీఎం జగన్ కు చెంప పెట్టులాంటిదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సినిమా విడుదలకు మార్గం సుగమమయ్యేలా కోర్టు తీర్పు ఇవ్వడాన్ని ఆమె ఆహ్వానించారు. రామగిరి మండలం వెంకటాపురంలో మీడియాతో మాట్లాడుతూ రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యాయన్నారు. ఒక సినిమా విడుదలకు మీరు సృష్టించిన అడ్డంకులు కోర్టు తీర్పుతో పటాపంచలయ్యాయని కామెంట్ చేశారు. అమరావతి విషయంలో ఏం జరిగింది.. జగన్ రెడ్డి గతంలో ఏమన్నారు.. ఆ తర్వాత ఎలా మాట మార్చారు.. రైతుల్ని ఎంత ఇబ్బంది పెట్టారన్నది ఇందులో స్పష్టంగా చూపించారన్నారు. జగన్ రెడ్డి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో.. దాని ద్వారా రాష్ట్రానికి జరిగిన నష్టం ఏంటో అందరికీ అర్థమయ్యేలా కళ్లకు కట్టారన్నారు. కేవలం తన అహంకారం, పంతం నెగ్గించుకోవాలన్న ఉద్దేశ్యంతో వేలాది మంది రైతులను రోడ్డుపాలు చేశారని మాజీ మంత్రి సునీత అన్నారు. రైతులు, మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడన్నది రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. అమరావతిని నాశనం చేసి.. నిన్నటి వరకు 3రాజధానులని కాలం గడిపారని.. కానీ ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ రాజధాని అని కొత్త నాటకానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సినిమా ప్రజల్లోకి వెళ్తే.. రాజకీయంగా తమకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశ్యంతోనే చిత్రాన్ని అడ్డుకున్నారన్నారు. జగన్ రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేశాడు. అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశారని.. కానీ హైకోర్టు తీర్పుతో వారికి చెంప పెట్టులా తగిలిందన్నారు. తనను తాను హీరోగా ప్రొజెక్ట్ చేసుకుంటూ... ప్రతిపక్షాలను విలన్లుగా చూపిస్తూ సినిమాలు తీస్తున్న జగన్ రెడ్డికి.. వాస్తవాలు రుచించడం లేదన్నారు. తప్పుడు ప్రచారంతో జగన్ సినిమాలు తీయవచ్చు కానీ... ఐదు కోట్ల ఆంధ్రులను వంచించిన ప్రభుత్వ దమన కాండపై సినిమాలు తీయకూడదా? అని నిలదీశారు. రాజధాని ఫైల్స్ ఏమీ కల్పిత కథ కాదని..... మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలసిన జగన్ విధ్వంస కథేనన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విధ్వంసాలకు పాల్పడుతున్న జగన్ సినిమా కూడా ముగిసిందని ఈ సందర్భంగా పరిటాల సునీత అన్నారు...

## టెట్, డిఎస్సి అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న సైట్స్




తూర్పుగోదావరి జిల్లా.. (బిక్కవోలు ) (చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జి )ఫిబ్రవరి 16.. (నిజం చెపుతాం న్యూస్ )ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన టెట్,డీఎస్సీ పోటీపరీక్షలకు అప్లై చేసుకొనుటకు అభ్యర్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.సర్వర్ పదే పదే మొరాయించడంతో అభ్యర్థులలో ఆందోళన నెలకొంది.ఈ ఐదు సంవత్సరాలు ఊరించి ఊరించి భారీ సంఖ్యలో డిఎస్సీ అని ప్రకటనలు చేసి తీరా చూస్తే అతి స్వల్ప వ్యవధి ఇస్తూ అతి తక్కువ ఉపాధ్యాయ పోస్టులతో పరీక్షల షెడ్యూల్ ప్రకటించడంతో అసంతృప్తిగా ఉన్న నిరుద్యోగ యువత ఈ నోటిఫికేషన్ అంతా పద్మవ్యూహం మాదిరిగా ఉంది అని అంటున్నారు.పైగా ప్రస్తుతం అమలులో లేని అప్రంటీస్ విధానాన్ని మళ్ళీ అమలులో తేవడం అభ్యర్థులలో అయోమయం కలిగిస్తుంది.జిల్లాల వారీగా కేటగిరీ అనుసరించి పోస్ట్ ల ఖాళీలు స్పష్టంగా ఇవ్వకుండా రోస్టర్ పాయింట్స్ బేస్ మీద డొంక తిరుగుడుగా ఇవ్వడం,అలాగే అప్లికేషన్ లో ఏదైనా పొరపాటు దొర్లితే ఎడిట్ ఆప్షన్ ఇవ్వకుండా మళ్ళీ తిరిగి ఫీజు చెల్లించమనడం వంటి అర్థరహిత విధానాల పట్ల నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పైగా అప్లై చేయుటకు చివరి తేదీ కూడా సమీపిస్తుండటంతో అభ్యర్థులు గడువు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే పాత టెట్ హాల్ టికెట్స్ నెంబర్స్ కి చెందిన లింక్ కూడా ఓపెన్ కాకపోవడంతో అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు.టెట్ కి పేపర్ ఒకదానికి 750 చొప్పున అలాగే డిఎస్సీ కి కూడా ఒక పేపర్ కి 750 చొప్పున ఫీజు చెల్లించేలా నిబంధనలు ఉన్నాయని, ఒక అభ్యర్థి 3 పేపర్లు టెట్, అలాగే 3 సబ్జెక్టులకు సంబంధించి డిఎస్సీ కి అప్లై చేస్తే 4500 ఫీజు అవుతుందని, గతములో ఇంత భారీగా ఫీజులు లేవని వాపోతున్నారు. అయితే ఈ విషయాలపై అధికార యంత్రాంగం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో అసలు ఈ డిఎస్సీ కి అప్లై చేయాలా అనే అభద్రత భావం ఒక వైపు, అప్లై చేయకపోతే జాబ్ చేజారుతుందేమో అనే భయం, ఏజ్ బార్ అవుతుందనే బాధ.. ఇలా అభ్యర్థులు అందరూ ఆందోళనతో సతమతమవుతున్నారు.

## ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలి



ధర్మవరం ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) స్థానిక పట్టణములో నవరత్నాల పేదలందరికీ ఇల్లు అనే ప్రభుత్వ పథకంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ కూడా పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆ పట్టాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు వేగవంతంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకే సచివాలయంలోని ప్లానింగ్ కార్యదర్శులు, అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శిలతో అత్యవసర సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తము పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు అర్హత గలవారేత గల వారందరికీ 13,421 ఇళ్ల పట్టాను ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఇందులో మొదటి ఫేసులో 8,475 మంది లో 4,871 మంది ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్ పూర్తి కావడం జరిగిందని, మిగిలిన లబ్ధిదారుల పట్టాల యొక్క రిజిస్ట్రేషన్ ఇచ్చిన గడువులోపు పూర్తి చేయాలని వారు సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు ఇవ్వరాదని, రిజిస్ట్రేషన్ చేసే సమయంలో అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తక్కువ పురోగతి ఉన్నవారు అదనంగా కృషి చేస్తే ఫలితం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, సచివాలయ ప్లానింగ్, అడ్మిన్, రెవెన్యూ కార్యదర్శిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ప్రజా పోరు యాత్ర ను జయప్రదం చేయండి




చింతూరు డివిజన్ ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం న్యూస్) బిజెపి ప్రజాపోరుయాత్ర ఈనెల 21నుండి 29వరకు విలీన మండలాల్లో బిజెపి అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం, పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ, గ్రామ గ్రామానికి, ఇంటింటికి చేరువ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విదానాలను నిరశిస్థు 9రోజులు 4మండలాల్లో పోరు యాత్ర జరుగు తున్నది. ఈ కార్య క్రమంలో పార్టీకి శ్రేణులు అభిమానులు పాల్గొని పోరు యాత్ర ని జయప్రదం చేయాలని, బిజేపి కిషా న్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నోముల రామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, జిల్లా కిషన్ మోరచ్చ ప్రధాన కార్యదర్శి నోముల సత్యనారాయణ, ఒ బి సి మోఆర్చ కార్య దర్శి పుంపు భుపే %బఆ%శ్, కారం దారయ్య, ప్రకటనలో తెలియ పరుస్తు, పార్టి శ్రేణులు అత్యదికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరటం జరిగింది.

## ఘనంగా జరిగిన రథసప్తమి వేడుకలు



ధర్మవరం ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) స్థానిక పట్టణంలోని శ్రీనివాస నగర్ లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా అర్చకులు,ఆలయ కమిటీ, దాతలు, భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్న రు. ప్రధాన అర్చకులు రాజేష్ ఆచార్యులు స్వామివారికి తొలిత ప్రత్యేక పూజలతో పాటు పంచామృత అభిషేకం, విశేష పూలంగి సేవలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సూర్య ప్రభ వాహనంలో పట్టణ పురవీధులలో ఊరేగించారు. అనంతరం రథసప్తమి యొక్క ప్రాధాన్యతను భక్తాదులకు అర్చకులు వివరించారు. రథసప్తమి రోజున స్వామి వారిని పూజించిన వారికి అన్ని కష్టాలు తొలగిపోతాయని చక్కటి మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చెన్నం శెట్టి జగదీష్, జింక రాజేంద్ర ప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, భక్తాదులు, ఆలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్ విజయవంతం.. ఏపీ రైతు సంఘాలు.




ధర్మవరం ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్మవరంలో గ్రామీణ బంద్ విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి. రమణ హాజరైనారు. ఈ సందర్భంగా రూరల్ పరిధిలోని గోట్లురూ గ్రామ పంచాయతీలోని సచివాలయాన్ని బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కాటమయ్య మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ ఆహారాన్ని అందిస్తున్న రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరలకు సంబంధించిన చట్టాలను ఏర్పాటు చేయాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని తెలిపారు. రైతులకు బ్యాంకులో ఉన్న రుణాలను రెండు లక్షల వరకు ఒకేసారి మాఫీ చేయాలని, రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్ బిగించరాదని, పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి రైతుకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, బ్యాంకులలో ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, వ్యవసాయాన్ని నిలబెట్టడానికి రైతు గెలవడానికి అవసరమైన చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలిపారు. జిల్లాలోని 32 మండలాలలోనూ హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీటిని అందించాలని తెలిపారు. నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, రామకృష్ణ, రైతు సంఘం నాయకులు నర్సింహారెడ్డి, సుబ్బరాయుడు, అశోక్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలంపాటలో విలేకర్ల పై అసహనం వ్యక్తం చేసిన సెబ్ సిఐ



ఆదోని ఫిబ్రవరి 16 (నిజం చెబుతాం) శుక్రవారం సెబ్ అధికారులు అక్రమమధ్యంలో తరలింపులో పట్టుబడిన సుమారు 48 వాహనాలకు ప్రభుత్వ పసుల ఆసుపత్రి ఆవరణంలో వేలంపాట నిర్వహించారు అయితే 12గంటలు అయినా వేలంపాట నిర్వహించకపోవడంతో వేలంపాటలో పాల్గొనడానికి వచ్చిన పాటదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు వేలంపాటకు సంబంధించి వార్తను కవరేజ్ చేయడానికి వచ్చినటువంటి విలేకరులపై సిఐ మీకేమైనా ఎవరైనా సమాచారం ఇచ్చామా రావడానికి అని విలేకర్లపై అసహనం వ్యక్తం చేశారు విలేకరుల మధ్య సిఐ మధ్య కొంతసేపు మాటల యుద్ధం జరిగింది అయితే విలేకరులు ప్రశ్నిస్తూ ఎందుకు రాకూడదు చెప్పండని గట్టిగా అడిగారు అక్కడున్న వారు సర్ది చెప్పడంతో శాంతించారు 48 వాహనాలు గాను ఎక్కువ శాతం స్క్రాప్ సంబంధించిన వాహనాలే అధికంగా ఉన్నాయి అయితే విలేకరులనే టార్గెట్ చేస్తూ మాట్లాడడంపై పలువురు విలేకరులు అసహనం వ్యక్తం చేశారు మీరు ఎందుకు వచ్చారు ఇక్కడికి అనేటటువంటి ధోరణితో మాట్లాడటం బాధాకరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్నటువంటి మీడియాపై ఆంక్షలు విధించడం ఏంటని పలువురు ప్రశ్నించారు . అయితే ప్రభుత్వం నిర్ణయించినటువంటి ధర కంటే ఎక్కువగా పాటలలో అధికారులు ప్రకటించడం ఎంతవరకు సమంజసం పేపర్లో ఉన్నదొకటి అధికారులు చెప్పేదొకటి అనే విధంగా వేలంపాట జరిగింది ఈకార్యక్రమంలో సెబ్ డిఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తండ్రి ఆశయాల మేరకు పేద విద్యార్థులకు.. చేయూతగా నిలవడం అభినందనీయం



చర్ల ఫిబ్రవరి 16(నిజం న్యూస్) తండ్రి ఆశయాల మేరకు పేద విద్యార్థులకు చేయూతగా నిలవడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు మాజీ మండల విద్యాశాఖ అధికారి కేవీ నరసింహారావు నరసింహారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సాఫ్ట్వేర్ ఉద్యోగి కాముని శివరామకృష్ణ వనవాసి కళ్యాణ పరిషత్ విద్యార్థులకు రూ. 25వేల విలువైన దుస్తులు, బ్యాగులు, బియ్యం అందించారు ఈ సందర్భంగా విద్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ భరణి బాబు చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ.. దివంగత కె.వి నరసింహారావు ప్రధానోపాధ్యాయుడిగా మండల విద్యాశాఖ అధికారిగా మారుమూల మన్యం ప్రాంతంలో విద్యార్థులకు సేవలందించి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు... హైదరాబాదులో ఉన్న వారి కుమారుడు శివరామకృష్ణ తన తండ్రి ఆశయం మేరకు చదువు కష్టాలు తెలిసిన వాడిగా ఇక్కడి పేద ఆదివాసి విద్యార్థులకు చేయూతగా నిలవడం అభినందనీయమని అన్నారు.. స్థానిక ప్రముఖులు దొడ్డి తాతారావు, మీకోసం మేమున్నాం సహాయ సమితి చైర్మన్ నీలి ప్రకాష్, దొడ్డ ప్రభుదాస్, వనవాసి సంస్థ బాధ్యులు మల్లాది సుబ్రహ్మణ్యం, పెద్దాడ ఆశలత, కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, గ్గోకార్ రామ లక్ష్మణ్, బందా స్వరూప, గొంది శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



గుండాల ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని, ఢిల్లీలో రైతులు శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పారా మిలటరీ బలగాలను దింపి రైతులపై దాడికి దిగారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని శుక్రవారం భారత్ గ్రామీణ బందును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుండాల సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పంథా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ , న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతరాములు, తుడుం దెబ్బ నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, మోకాళ్ళ కన్నయ్య, భారత ముస్లిం మైనారిటీ గుండాల మండల అధ్యక్షులు ఎస్కే సాహెబ్ లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రైతులను దారుణంగా మోసం చేసిందని వారు తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయమని రైతులు రోడ్లపైకి వస్తే రబ్బర్ బుల్లెట్లు భాష్పాయి గోళాలు పారా మిలిటరీ బలగాలతో లాటి ఛార్జ్ చేస్తూ రైతులను చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులపై అతి దారుణంగా దాడులు చేస్తూ మరో ప్రక్క రైతే రాజుగా ప్రభుత్వాలు చెబుతున్నాయని ప్రభుత్వాలు చెప్పే వన్ని బూటకపు మాటలుగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సి ఉంటుందని అన్నారు. రైతులు ఢిల్లీలో రైతులు చేస్తున్న శాంతియుత ఉద్యమానికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అందరూ కూడా వారికి మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, సంఘాల నేతలు కొమరం శాంతయ్య, గడ్డం లాలయ్య,వాంకుడోత్ అజయ్,ఈసం కృష్ణ,పూనెం లక్ష్మయ్య,మానాల ఉపేందర్,కోడురి జగన్,సనప కిశేందర్, గట్టి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




గుండాల ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) కేంద్ర లో బిజెపి, ఆర్ఎస్ఎస్ నరేంద్ర మోడీ- అమిత్ షా ·ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిషన్ మోర్చ (ఎస్ కే యం ) కార్మిక, విద్యార్థి తదితర సంఘాలు పిలుపులో జరిగిన దేశవ్యాప్త గ్రామీణ బందులో భాగంగా గుండాల మండల కేంద్రంలో ప్రదర్శన -ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ నాయకులు గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు ప్రసంగిస్తూ మూడు నల్ల చట్టాల రద్దు లో భాగంగా జరిగిన ఆందోళనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని రైతుల పండించిన పంటకు ఎం ఎస్ పి ప్రకారం కొనాలని, సంవత్సరం కాలం జరిగిన ఆందోళనలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, 44 చట్టాలను నాలుగు లేబర్ కొడ్లుగా విభజించడానికి వ్యతిరేకించాలని,ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై బాసు వాయువు ప్రయోగించడాని, రైతులపై లాటి చార్జిని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, వై వెంకన్న, ఈసం కృష్ణ అన్న, ఎస్.కె అస్గర్, ఉండాలో ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, సిపిఐ నాయకులు షాహిద్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శిపర్శక రవి, ఐఎఫ్టియు నాయకులు గడ్డం నగేష్, చేబోతు రవి, బాల్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకొనుటకు అధిక సంఖ్యలో తరలివస్తున్న భక్తజనం



ఫిబ్రవరి 16 (నిజం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామంలో కొలువుదీరి ఉన్న శ్రీ సమ్మక్క,సారలమ్మ తల్లి అమ్మవార్ల జాతర మహోత్సవం సందర్భంగా జూలూరుపాడు మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ జీవన్ రాజులను ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆహ్వానించి స్వాగతిస్తున్న ఆలయ కమిటీ పెద్దలు,పూజారులు ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా పరిశుభ్రంగా తీర్చిదిద్ది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్న ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా జరుగుతున్న జాతర మహోత్సవం అధిక సంఖ్యలో మెక్కులు తీర్చుకొనుటకు తరలివస్తున్న భక్త జనం.

# కమ్యూనిస్టులు బలపడితేనే కార్మిక హక్కులు ప్రజా సంక్షేమం మిగులుతుంది

**- దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో సిఐటియులి**

**- చర్లలో భారీ ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా... సిఐటియు**

చర్ల ఫిబ్రవరి 16 ( నిజం న్యూస్) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక రాజకీయ సాంస్కృతిక విధానాలు దేశానికి పెను ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయని బిజెపిని దాని విధానాలను కూకటివేళ్లతోటి బెకిలించివేయాలని అప్పుడు మాత్రమే దేశంలో కార్మిక హక్కులు ప్రజా సంక్షేమం రాజ్యాంగ విలువలు రక్షించబడతాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి పేర్కొన్నారు దేశంలో కమ్యూనిస్టులు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం ఉన్న రోజుల్లోనే కార్మికులకు దేశ ప్రజలకు ఉపయోగకరమైన చట్టాలు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు కమ్యూనిస్టులు బలహీనపడటంతో పాలక ప్రభుత్వాలు ముఖ్యంగా కార్పొరేటు మతోన్మాద విధానాలను అత్యంత దూకుడుగా అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దు చేస్తుందని విమర్శించారు లేబర్ కోడ్ లు ఆధునిక సమాజంలో నయా బానిస విధానం అమలు చేయటానికి లేబర్ కోడులు పునాదులుగా నిలుస్తాయని సిఐటియు విమర్శించింది రద్దు చేయాలని రైతులు పండించే పంటలకు పార్లమెంటులో గిట్టుబాటు ధరల చట్టం చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది 178 రూపాయల ఫ్లోర్ లెవెల్ కనీస వేతనంతో కార్మికులు ఎలా బతకగలరని కేంద్ర ప్రభుత్వాన్ని సిఐటియు ప్రశ్నించింది నరేంద్ర మోడీ 5 సంవత్సరాల కాలంలో తన ఒక్కడి ఆహారం కోసం 110 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని కోట్లాదిమంది కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వటానికి నిరాకరిస్తున్నారని విమర్శించారు కేంద్ర బిజెపి ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారమే 83 కోట్ల మంది పేదరికంలో ఉన్నారని 75 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో దేశాన్ని పరిపాలించిన పాలక పార్టీలు ఈ విషయంతో సిగ్గుపడాలని సిఐటియు పేర్కొన్నది కనీస వేతనం 26,000 చట్టబద్ధమైన సౌకర్యాల అమలు కార్మికుల ప్రాథమిక అవసరాలని సిఐటియు పేర్కొన్నది దేశ సమస్యలను పక్కదారి పట్టించడంలో బిజెపి మతాన్ని కులాన్ని భావోద్వేగపూరితంగా రెచ్చగొడుతున్నాయని విమర్శించారు దేశ ఆర్థిక ప్రగతికి రైతులు కార్మికులు ఇరుసు లాంటి వాళ్ళని ఆర్థిక రంగాన్ని వ్యవసాయ పారిశ్రామిక రంగాలను సేవా రంగాలను కార్పొరేట్ అధిపతులకు దోచిపెట్టడం వెనక కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆశ్రిత




పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహిస్తుందని సిఐటియు విమర్శించింది దేశవ్యాప్తంగా ఉన్న కోటి మంది మహిళా స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆటో అమాలి తదితర అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టాన్ని చేయాలని సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది ప్రభుత్వం తన విధానాల్ని మార్చుకోవటం లేదని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజానకొలమైన ప్రజాప్రతినిధులను గణనీయమైన సంఖ్యలో కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని సిఐటియు పేర్కొన్నది సమ్మె భారత్ బంద్ సందర్భంగా బిఎస్ రామయ్య భవన్ నుంచి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మహా ప్రదర్శన నిర్వహించారు అనంతరం చర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి సిఐటియు మండల కమిటీ సభ్యులు పి బాలాజీ ఐద్వా మండల కార్యదర్శి పి సమ్మక్క సిపిఎం మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాధ వర్మ సిఐటియు మండల నాయకులు పాయం చంద్రకళ పాలెం నాగమణి శ్యామల సమ్మక్క విజయ్ కృపాలు నిరోష అనూష రవి సావిత్రి కమల మనోహరి సుశీల నాగమణి షారోని వరలక్ష్మి తో పాటు వివిధ రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు.

**అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా..** చర్లలో కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ బంద్ విజయవంతమైంది. బందుకు బ్యాంకులు విద్యాసంస్థలు ఆయిల్ బంక్ వ్యాపార వర్గాలు మద్దతిచ్చాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సిపియంనాయకులు కారం నరేష్ సిపిఐ నాయకులు నూప పోతయ్య ప్రజాపంథ నాయకులు చుక్కయ్య న్యూ డెమోక్రసీ నాయకులు సతీష్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో ప్రభుత్వ సంస్థలను కార్పొరేటీ కర్ణకి అప్పగిస్తూ అటవీ చట్టాలను రైతు చట్టాలను నిర్లక్ష్యం చేస్తూ వాటి కార్మికులకు కర్షకులు చిన్న వ్యాపార వర్గాలకు మోడీ ప్రభుత్వంలో ఉపయోగం లేదని భారతదేశం అభివృద్ధి చెందే దేశంలో వెనకడుగు వేస్తుందని మతం పేరుతో చేస్తున్న విధానాల్లో తిప్పి కొట్టాలని దానితోపాటు అనేక రంగాలను వెనకడుగులో ఉన్నాయని అన్నారు యువతకు ఉద్యోగం లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని అనేక ప్రాంతాల్లో కరువు కోరల్లో ప్రాంతాలుగా ఉన్నాయని అనేక సమస్యలతో భారతదేశం ఇబ్బందుల్లో ఉందని ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రామారావు చంటి బాలాజీ వర్మ నాగేంద్ర కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాస్ రాథోడ్ కి ఘన సన్మానం

బోనకల్ ఫిబ్రవరి 16 నిజం చెబుతాం న్యూస్) తెలంగాణ మూవీ%డ%టీవీ ఆర్టిస్ట్ యూనియన్ కు జరిగిన ఎన్నికల్లో బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ పృధ్వీరాజ్ ప్యానెల్ నుంచి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి ప్యానెల్ లో తన సమీప ప్రత్యర్థి ప్యానెల్ సభ్యులపై 394 అత్యధిక ఓట్లు సాధించి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం జరిగింది.వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ రాథోడ్ ను శుక్రవారం తన నివాసంలో బోనకల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ తమ ప్రాంతవాసి రాథోడ్ మూవీ%డ%టీవీ ఆర్టిస్ట్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని భవిష్యత్తులో ఈ మండల కేంద్రానికి సంబంధించి నటనపై ఆసక్తి ఉన్న యువతకు రాథోడ్ ద్వారా అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ పృథ్వీ రాజ్ ప్యానెల్ ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ఆర్టిస్టులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో టీవీ మూవీ ఆర్టిస్ట్ సమస్యలను ప్రభుత్వం



దృష్టికి తీసుకు వెళ్లి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు,ట్రేజరర్ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే సహాయ కార్యదర్శి మందా సత్యానందం,ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ పెంట్ సాహెబ్,మరస్కట్ల సంజీవరావు,నాగటి రాజశేఖర్, మాగి ముఖేష్,తగరం రమేష్ తదతరులు పాల్గొన్నారు.

# రైతు కష్టాలను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

**- తెలంగాణ కార్మిక రైతాంగ సమాచార సంఘం అధ్యక్షులు ఎస్కే జానీ**

ఫిబ్రవరి 16 (నిజం చెబుతాం న్యూస్) కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగ ఢిల్లీలో రైతులు చేపట్టిన దీక్షకు మద్దతుగా శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమానికి తెలంగాణ కార్మిక రైతాంగ సమాచార సంక్షేమ సంఘ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే జానీ పాషా, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాయల కృష్ణవేణి ల ఆధ్వర్యంలో బంద్ కు సంఘీభావం తెలియజేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే జానీ మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు,వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు. భారత్ న్యాయ సంహిత, హిట్ %డ% రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని సంవరించలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు,ఇల్లు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పెరుగుతున్న




నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ,కార్మికులు సంక్షేమ బోర్డును వెంటనే ఇవ్వాలని,విద్యా వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాదిక్ పాషా జిల్లా అధ్యక్షులు గొర్రెపాటి చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీ జలగం రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు షమీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మండల నాయకులు మహిళా సంఘం చల్ల ప్రతిభా రెడ్డి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యస్ ఐ కి అభినందనలు తెలిపిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా

కల్లూరు ఫిబ్రవరి 16 ( నిజం న్యూస్): బదిలీలో భాగంగా కల్లూరు మండలానికి యస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన యస్ ఐ ఎస్ కే షాకీర్ కు మండల వర్కింగ్ జర్నలిస్ట్ ల కమిటీ ప్రింట్%డ% ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యస్ ఐ యస్ కే షాకీర్ మీడియా సభ్యులతో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు పోలీసు వ్యవస్థకు చేదోడు వాదోడుగా ఉండాల్సింది మీడియా మిత్రులేనని అవినీతి, అక్రమాలను పోలీసుల దృష్టికి తీసుకొచ్చి సమాజంలో శాంతి, భద్రతలను నెలకొల్పేందుకు మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. అదేవిధంగా మండలంలో అక్రమాలకు, అసాంఘిక కార్యక్రమాలు పేకాట, కోడిపందాలు, జోదం, మత్తుమందు ,గంజాయి, ఆకతాయి చేష్టలు చేసే ఆగతాయిల వివరాలు, నిషా రాత్రిలో జరిగే మాఫియా తీరును ప్రజలు సహకారంతో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవినీతిని బయట పెట్టాలంటే ప్రజల




సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు ధర్నాశి బాలరాజు, ప్రధాన కార్యదర్శి కోట పుల్లయ్య, గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి వేము మోహన్ బాబు, ప్రచార కార్యదర్శి జాన్ పాటి రోజ్ వేణు, ఆదూరి ప్రభాకర్, కమిటీ సభ్యులు చెవుల నరేష్, జరుపుల సురేష్, ఖమ్మంపాటి అప్పారావు, నల్లగట్ల గురవయ్య, సంగెపు రామకృష్ణ, కావేటి రాధాకృష్ణమూర్తి, కొత్తపల్లి నాగబాబు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు

**-నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలి**

**-మోడీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి**

**-వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్,పిడీయస్యు**





**గుండాల ఫిబ్రవరి 16** (నిజం చెపుతాం)భారత్ బంద్ పిలుపులో భాగంగా గుండాల మండల కేంద్రంలో వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది , ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ , పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి భానోత్ నరేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక,విద్యార్థి,యువజన, రైతు,మహిళ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కారణంగా నేడు దేశవ్యాప్తంగా బందు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా విద్యార్థి వ్యతిరేక విధానాలను ఆవలంబిస్తూ విద్య కాషాయికరణ, ప్రైవేటీకరణ , కార్పొరేటీకరణ చేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకువచ్చిందని, ఈ నూతన జాతీయ విద్యావిధానం లోపాలపుట్ట అని, విద్యారంగానికి బడ్జెట్ లో నిధులు ఇవ్వకుండా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్ లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని, దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎస్కే నసీర్, రాకేష్, రోహిత్ వినయ్, శ్యామ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్స్పైర్ పోటీకు త్రివేణి విద్యార్థులు ఎంపిక




భద్రాచలం ఫిబ్రవరి 15 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం త్రివేణి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పారెల్లి భవ్య శ్రీ మరియు ఏడో తరగతి చదువుతున్న ఎస్.నిఖిల్ సాయి రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ కు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఈ విధంగా ఈ విద్యా సంవత్సరంలో ఎన్నో జాతీయస్థాయి ,రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయి ప్రథమ స్థానం సంపాదించుకున్నారని అభినందించారు. అదేవిధంగా మిగిలిన విద్యార్థులు కూడా ఈ విద్యార్థులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని పాఠశాలలో జరిగే పోటీలలోనే కాకుండా ఈ విధంగా జరిగే జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ,జిల్లా స్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభను కనపరచాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. పదవతరగతి విద్యాభ్యసిస్తున్న భవ్య శ్రీ చదువుతోపాటు అన్ని పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను ఘనపరుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో భవ్య శ్రీ మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఈ ఇన్స్పైర్ పోటీ గైడ్ టీచరుగా విద్యార్థులను ఈ స్థాయిలోకి తీసుకొచ్చిన సైన్స్ టీచర్ ఎస్ నాగలక్ష్మి అభినందించడం జరిగినది.

## మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

**- చైర్మన్ కాంటేకర్ మధుమోహన్.**



మహేశ్వరం, ఫిబ్రవరి 16 నిజం న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ అన్నారు. శుక్రవారం రూపాయలు 10 లక్షలతో రావిరాల రెండో వార్డులో అండర్ గ్రౌండ్ సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఉన్న పనులను దశలవారీగా పరిష్కరిస్తున్నామని అన్నారు. తు క్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, చెన్నయ్య, ముత్యాల రమేష్, లక్ష్మయ్య, నరసింహ, దశరథ, కిషన్ బాబు, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో ఏఐటీయూసి ధర్నా

**- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**






గండిపేట్, ఫిబ్రవరి 16( నిజం చెపుతాం ): తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీశైలం ఆధ్వర్యంలో శుక్రవారం ఎం ఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రెండు గంటలపాటు ఉద్యోగులు నిరసన తెలియజేశారు . సానిటేషన్ విభాగంలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఎం ఎన్ జే ఆసుపత్రిలో పనిచేస్తున్న 70 మంది ఉద్యోగులకు సరైన జీతాలు అందించాలన్నారు. జీఓ నంబర్ 60 ప్రకారం వారికి వేతనాలు అందించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ తో కలిపి 15000 జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా సంవత్సరానికి 15 కాసువల్, ఈఎల్స్ తో పాటు 4 సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలకు పట్టించుకున్న పాపాన పోలేదని ఎన్ని సార్లు ఆసుపత్రి డైరెక్టర్ కి తమ గోడు మొరబోకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నూతన ప్రభుత్వం తమ విషయంలో చొరవ కల్పించుకొని తమ సమస్య పరిష్కరించాలని వారు కోరారు. సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో కూడా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూడా ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశైలం, విజయ లక్ష్మి, అజీమ్, సునీత, శ్రీను, రవి, విజయ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త కార్మికుల సమ్మె ,గ్రామీణ భారత్ బంద్ ర్యాలీ




కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం): సయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిచారు. ఈ సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ , తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాము చెల్పూరి లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధరల గ్యారంటీ చేసే చట్టం చేయాలి. పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి. 60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసహరించాలి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. మరియు పెన్షన్ 10,000 రూపాయలు అందరికీ చెల్లించాలి. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 రోజులు చేయాలి రోజుకు 800 రూపాయల కనీస వేతనం ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న అన్నివేతాలు చెల్లించాలి. జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేయాలి. రైల్వే రక్షణ విద్యుత్తు సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటీకరణ చేయరాదు ధరల పెరుగుదలను అరికట్టాలి. ఆహారవస్తులు నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ లపై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను ( పిడిఎస్) విస్తరించాలి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలి ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఖాళీలన్నీ భర్తీ చేయాలి. ఉద్యోగాలు కాంట్రాక్టు పద్ధతిని ఆపాలి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళలపై దాడులను అరికట్టాలి సామాజిక న్యాయం అమలు చేయాలి. అందరికీ సారథిక నాణ్యమైన ఆరోగ్యం విద్యను అందించాలి. జాతీయ విద్యా విధానం ఎన్ఇపి 2022ను రద్దు చేయాలి. అందరికీ గృహ వాసంతి కల్పించాలి. ప్రభుత్వ స్థలాలు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం ఇవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, దండిగారి సతీష్ , సిఐటియు, రైతు సంఘం, హమాలి సంఘం, వ్యవసాయ కార్మిక, భవన నిర్మాణ కార్మిక సంఘాల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలను ప్రతిఘటిద్దాం

**- మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జీషీట్ ప్రకటిద్దాం**
**- చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్ లో కార్మిక సంఘాల నాయకులు**
**- మండల కేంద్రంలోని జాతీయ రహదారి దిగ్బంధం**
**- బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పహారా**






చేవెళ్ల, ఫిబ్రవరి 16 (నిజం న్యూస్) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య వేదిక దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగానే చేవెళ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పహారా చేశారు. ఈ బంద్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డీజీ నర్సింగ్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ కార్మిక, కర్షకుల సమస్యలను పరిష్కరించకపోగా, భారత్ వెలిగిపోతుంది, అచ్చేదిన్ హాయిగా, విశ్వగురు ఆత్మ నిర్భాన్, భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఏటా నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మాట నీటి మూటగానే మిగిలిపోయిందన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయాయన్నారు. అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, రోజు రోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని పేదల వాస్తవ ఆదాయం 11% పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఒకపక్క మతతత్వ విధానాలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పోరేట్ల పరం చేస్తుందని, కార్మికులు స్వాతంత్ర్యం రాకముందే బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. అదేవిధంగా ఎనిమిది గంటల పని దినాలను నిర్వీర్యం చేసి పన్నెండు గంటల పని విధానాన్ని అమలులో చేస్తుందని, పనిచేసే ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమీషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ చెల్లించాలని, ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రతి వ్యక్తికి రెండు వందల రోజుల పని, రోజువారి వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కూలీ సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, చేవెళ్ల సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, శంకర్ పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్, షాబాద్ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య, కార్మిక నాయకులు రఘు, నారాయణ, మధు, రుక్కయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ నరసింహ, శంకర్ పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జిల్లా కోశాధికారి లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యురాలు ఉమా, స్వప్న, కవిత, కల్పన, ప్రేమలేఖ, రాధ ప్రవీణ, మీనా, యూనియన్ ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ యూనియన్ మొయినాబాద్ మండల కార్యదర్శి సుధాకర్, మండల రైతు సంఘం నాయకులు ఆనందం, యాదగిరి, లలిత, సత్యనారాయణ, యాదమ్మ, సుగుణమ్మ, రమాదేవి, మల్లయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలవంచటానికే గ్రామీణ భారత్ బంద్ కేంద్ర ప్రభుత్వం తలవంచటానికే సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపుమేరకు దేశవ్యాప్తంగా శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. పంజాబ్ నుండి పాదయాత్ర చేస్తున్న వందలాది మంది రైతులను అంబాలా సమీపంలో హర్యానాతో రాష్ట్ర సరిహద్దు వద్ద నిలిపివేసినప్పుడు కూడా భారత్ బంద్ కు పిలుపు వచ్చిందన్నారు. రైతులపై జరుగుతున్న హింసను ఖండిస్తూ, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరుతూ నేడు బంద్ నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచే ఢిల్లీ చుట్టూ హై అలర్ట్ ఉందన్నారు. అలాగే కర్ణాటక వ్యాప్తంగా రైతు సంఘాలు బంద్ కు మద్దతు తెలుపాయన్నారు. తెలంగాణలో కూడ అనేక కార్మిక, కర్షక సంఘాలు భారత్ బంద్ కు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలలో మార్పు రాకపోతే ఇలాంటి బంద్ లు పునరావృతమవుతూనే ఉంటాయన్నారు.

## యువత వ్యాపారాల వైపు పయనించాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**






మహేశ్వరం, ఫిబ్రవరి 16 నిజం న్యూస్, ప్రతినిధి: యువత స్వయం శక్తి వ్యాపారాల వైపు పయనించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు సభావత్ లచ్చా నాయక్ ఏర్పాటు చేసిన ఎస్ఎల్ఎన్ మార్ట్ సూపర్ మార్కెట్, కెర్వెల్ ఫార్మసీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాల మీద ఆధారపడకుండా వ్యాపారాలు చేసి అధిక లాభాలను గడించాలని అన్నారు. ఉద్యోగాల కన్నా వ్యాపార రంగంలోనే అత్యున్నతమైన స్థానంలో ఉంటారని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి రంగాల వైపు రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కేఎల్ఆర్ కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఇన్చార్జి ఎంపిపి సునీత అంధ్యానాయక్, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ఆదిల్అలీ, మహేశ్వరం కందుకూరు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్, జయేందర్ నాయకులు కూన యాదయ్య, వత్తుల రఘుపతి, సుధీర్ గౌడ్, అల్లే కుమార్, సురసాని సురేందర్ రెడ్డి, మునగపాటి నవీన్, ఆనందం, కర్నాటి మనోహర్, సుధాకర్ రెడ్డి, కూ న ప్రవీణ్, రవీందర్ నాయక్, నేనావత్ రాజు నాయక్, బురమోని నరసింహ యాదవ్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

**- రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల రవికుమార్.**







మహేశ్వరం, ఫిబ్రవరి 16 నిజం న్యూస్ ప్రతినిధి: మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల రవికుమార్ అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మహేశ్వరం, తుక్కుగూడలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలతో దేశంలో రైతులు, కార్మికులు ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు హార్దిక ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్వం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తీరుపై వారు మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మికుల చట్టాలని రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తేవడం జరిగిందని అన్నారు. దీంతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జగన్, పరమేష్, కుమార్, వెంకటేష్, శంకర్, రాజు, చెన్నయ్య అంగన్వాడీ ఉద్యోగులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు



కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం): జమ్మికుంట మండలం రంగమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు పెద్దంపల్లి తాటి వనంలో తాటి చెట్లు ఎక్కి జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం రోజున సాయంత్రం ఎప్పటిలాగే తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ మోకుజారీ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు హుటాహుటిన జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కుడి కాలు విరగగా అక్కడి నుండి హన్మకొండలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ను ఆదుకోవాలని తోటి గీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## ఫుట్ పాతులపై వ్యాపారుల అక్రమణ.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

**- కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయిన పట్టించుకోని పాలకవర్గం.**
**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు.**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం): కరీంనగర్ నగరంలో ఎక్కడ చూసినా ఫుట్ పాతులు వ్యాపారులు అక్రమణ చేశారని కొన్ని కొన్ని ప్రాంతాల్లో రేలింగు ను సైతం కట్ చేసి వ్యాపారం కొనసాగిస్తున్న మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోక పో వడం చూస్తుంటే వ్యాపారుల వద్ద అమ్యామ్యాలకు అలవాటు పడ్డారన్నట్లు అర్థమవుతుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరం స్మార్ట్ సిటీగా ఏర్పడిన తర్వాత రోడ్లు అందంగా ఉండాలని ఆలోచనతో ప్రభుత్వం నడకదారి వెళ్లే ప్రజల కోసం ఫుట్ పాతులు ఏర్పాటు చేశారని కానీ అవి మొత్తం కబ్జాల మాయమవుతున్నాయని వివిధ రకాల పల్ల బండ్లు, హోటల్లు, వ్యాపారస్తులు వారి సమానులు రోడ్ల పైన పెడుతూ నడకదారి నీ మొత్తం మూసేశారని దీనికోసం గతంలో కొన్ని ప్రభుత్వశాఖల తోప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారని కానీ అది మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయిందని ఆయన విమర్శించారు. రహదారిపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని మార్కెట్ ప్రాంతంలో రోడ్ల కబ్జా వల్ల ప్రజలు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఫుట్ పాతులను అక్రమించిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం నడక దారిని ( వాకింగ్ ట్రాక్స్)ఏర్పాటు చేయాలని పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు స్నేహిత కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం



కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(నిజం చెపుతాం): జమ్మికుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు స్నేహిత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము, పోక్సో చట్టంపై అవగాహన మరియు విద్యార్థులు ఏదైనా సమస్య ఎదుర్కొన్నప్పుడు నిర్భయంగా 100 కు 1098 కు డయల్ చేయడం ద్వారా సమస్యను దృష్టికి తీసుకురావడం లేదా ఈ స్నేహిత బృందానికి తెలపాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన ,న్యూట్రిషన్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, డ్రగ్స్ ,గాంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే హాని గూర్చి వివరించారు. అదేవిధంగా ఈ స్నేహిత టీం సభ్యులు ఇంటర్నెట్ వినియోగం, యోగా మరియు వివిధ అంశాలను విద్యార్థులకు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుం, డాక్టర్ కుద్సియ మహీన్, డాక్టర్ హిమబిందు, ఎఇఓ లక్ష్మణ్,సచిన్ రెడ్డి,రమాదేవి, వరశ్రీ,అంగన్వాడి, ఆశ, ఐసిడిఎస్ సభ్యులు, సీఆ ర్పీ గుర్రప్పా మరియు పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.